# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, మే 1, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నా గుండుతో నీకేం పని రేవంతన్నా.. బండి సంజయ్

### నేను చేసిన అభివృద్ధి కనిపించట్లేదా?

**సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 30:** 'నేను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంగతి ఏమైందని అడిగితే.. గుండు, అరగుండు అంటూ హేళనగా మాట్లాడుతావా? నా గుండుతో నీకేం పని.. ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి, పోరాటాలు నీ కళ్లకు కనిపించడం లేదా రేవంతన్నా' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. సిరిసిల్లలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి వాడుతున్న భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. జమ్మికుంటలో సీఎం బహిరంగ సభ జనం లేక అట్టర్ ప్లాఫ్ అయ్యిందన్నారు. ప్రజలు కాంగ్రెసను తిరస్కరిస్తున్నారనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. జమ్మికుంట సభలో సీఎం చేసిన వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయన్నారు. గాడిదగుడ్డు.. అరగుండు, గుండుసున్నా అంటూ వ్యక్తిగతంగా హేళన చేస్తే రాష్ట్ర జనాభాలో తన లాగే గుండు, అరగుండు ఉన్నవాళ్లు 50 మంది అని హెచ్చరించారు.

# తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్!



- వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు రహస్యంగా చెల్లించుకుంటున్నారు
- ఆ సొమ్మంతా ఢిల్లీకి వెళ్తోందిట్రిపుల్ ఆర్‌తో దేశం తలెత్తుకుంటే..
- డబుల్ ఆర్‌తో తల దించుకుంటోంది
- నా ప్రాణం ఉన్నంతవరకూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను ముస్లింలకు దక్కనివ్వ
- రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదు ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకే ఫేక్ వీడియో
- అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ప్రధాని మోదీ

**హైదరాబాద్, ఏప్రిల్ 30:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ ఆర్ (ఆర్ఆర్) ట్యాక్స్ విధించిందంటూ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీలపై ప్రధాని మోదీ పరోక్ష విమర్శలు గుప్పించారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఈ ట్యాక్సును రహస్యంగా ఇచ్చుకోవాల్సి వస్తోందని, తెలంగాణ వ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతోందన్నారు. డబుల్ ఆర్ ట్యాక్సు ఢిల్లీకి వెళ్తుందని, అక్కడ ఎవరికి చేరుతుందో అందరికీ తెలుసన్నారు. ఈ సందర్భంగా, ఆస్కార్ అవార్డు అందుకున్న ట్రిపుల్ ఆర్ సినిమాను మోదీ ప్రస్తావించారు.'ట్రిపుల్ ఆర్ సినిమాతో మన దేశ ఖ్యాతిని తెలుగు సినీ పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పింది. కానీ, డబుల్ ఆర్ ట్యాక్స్‌తో దేశం సిగ్గుతో తలదించుకుంటోంది' అని పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అల్లాదుర్గంలో బీజేపీ నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. తెలంగాణను తొలుత బీఆర్ఎస్ ఎలా దోచుకుందో, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే విధంగా డబుల్ ఆర్ ట్యాక్సు పేరుతో దోచుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలోని 17 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఈ డబుల్ ఆర్ ట్యాక్సు వసూళ్లను అడ్డుకుంటామని చెప్పారు. అధికారంలోకి వస్తే కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపిస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పుడు అధికారంలో ఉన్నా, ఆ ప్రాజెక్టు అవినీతి ఫైళ్లను తొక్కిపెడుతోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని, ఢిల్లీ లిక్కర్ స్కాంలో కూడా ఇది కనిపిస్తుందని తెలిపారు.

### ముస్లింలకు రిజర్వేషన్లు దక్కనివ్వను

తన ప్రాణం ఉన్నంతవరకూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను మతపరంగా ముస్లింలకు దక్కనివ్వనని మోదీ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి తొత్తులుగా ఉన్న వారికి ఇదే సవాల్ అని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ నేతలారా! కాంగ్రెసకు మద్దతిస్తున్న పార్టీల నేతలారా! చెవులు రిక్కించి వినండి. మోదీ జీవించి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ ఉండదు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీల హక్కులను మతపరంగా ముస్లింలకు దక్కనివ్వబోను' అని పేర్కొన్నారు. రిజర్వేషన్‌లపై నాడు రాజ్యాంగసభలో సుదీర్ఘ చర్చల అనంతరం, మతపరమైన రిజర్వేషన్‌లు ఉండరాదని తీర్మానం చేశారని చెప్పారు. రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథంగా బీజేపీ భావిస్తుందని స్పష్టం చేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయనివిధంగా తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు.. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగాన్ని ఏనుగుపై ఉంచి భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించినట్లు గుర్తుచేశారు. తొలిసారి ప్రధాని అయిన తర్వాత 2014లో పార్లమెంటుకు సాష్టాంగ నమస్కారం చేసిన తర్వాతే అందులో అడుగుపెట్టానని, రెండోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాజ్యాంగాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేశామని వివరించారు. ఓటుబ్యాంకు కోసం ఎన్నికల సంఘాన్ని, ఈవీఎంలను ప్రశ్నిస్తున్న కాంగ్రెస్.. రాజ్యాంగాన్ని సైతం బద్‌నాం చేస్తోందని మోదీ ధ్వజమెత్తారు. ప్రపంచం ఆర్థిక ప్రగతితో దూసుకుపోతుంటే భారత్‌ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని, అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం కష్టపడి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిందన్నారు. ఇప్పుడు మళ్లీ పాత రోజులను తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే, అక్కడ పంచసూత్రాల పాలన సాగుతుందని.. అబద్ధాలు- మోసపూరిత వాగ్దానాలు, ఓటుబ్యాంకు రాజకీయాలు, మాఫియాను పెంచి పోషించడం, కుటుంబ పాలన, అవినీతి - ఇవే ఆ పంచ సూత్రాలని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ప్రతిపక్ష హోదా కూడా దక్కబోదన్నారు.

### ఎన్నికలను అపహాస్యం చేస్తూ ఫేక్ వీడియో

దేశంలో ఉద్రిక్త పరిస్థితులు సృష్టించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఓ ఫేక్ వీడియోను సృష్టించిందని, ఈ వ్యవహారంలో డబుల్ ఆర్‌లో ఒక పేరు (రేవంత్‌రెడ్డి) బయటకు వచ్చిందని మోదీ తెలిపారు. వారసత్వంగా లభించే ఆస్తిపై 55 శాతం పన్ను విధించాలని కాంగ్రెస్ ఆలోచిస్తోందని ఆరోపించారు. 'కాంగ్రెస్ పొరపాటున అధికారంలోకి వస్తే, మీరు కష్టపడి సంపాదించుకున్న ఆస్తిపై ట్యాక్సు తీసుకువస్తుంది. 55 శాతం వసూలు చేయడం ఖాయం. ఆ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలి' అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రైతులను మోసం చేసిందని, వంద రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, ?ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. తమ పాలనలో బాలికల కోసం బేటీ బచావో, బేటీ పడావో పథకాన్ని ప్రవేశపెట్టామని.. ఇందులో భాగంగా బాలికల కోసం పాఠశాలల్లో ప్రత్యేకంగా మరుగుదొడ్లు నిర్మించామని మోదీ చెప్పారు. పేదలకు ఇచ్చే ఇళ్లు కూడా మహిళల పేరిటే ఇస్తున్నామని, వారి భద్రతకు కఠిన చట్టాలు తీసుకువచ్చామన్నారు.

### మా దేశభక్తికి రామమందిరం ఓ ఉదాహరణ

కేంద్రంలో దేశభక్తి కలిగిన, బలమైన ప్రభుత్వం ఉంటే చరిత్రాత్మక నిర్ణయాలు అమలవుతాయని, అయోధ్యలో రామమందిరం నిర్మాణం ఇందుకు ఒక ఉదాహరణ అని మోదీ తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందే నిర్మించాల్సిన ఈ ఆలయం, తమ హయాంలో సాకారమైందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన.. 'రామమందిరం ఎవరు నిర్మించారు?' అంటూ సభకు హాజరైన జనాన్ని పలుమార్లు ప్రశ్నించారు. వారు 'మోదీ.. మోదీ..' అంటూ పెద్దపెట్టున సమాధానం ఇచ్చారు. దీనికి మోదీ.. మీరు ఇచ్చిన ఓట్లతో, సంపూర్ణ అధికారంతోనే రామమందిరం నిర్మించామని తెలిపారు. కాంగ్రెసకు ఓటు బ్యాంకే ముఖ్యమని, హైదరాబాదులో శ్రీరామనవమి శోభాయాత్రపై ఆంక్షలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే అని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో 2004-2009లో తెలంగాణ నుంచి కాంగ్రెసకు రికార్డు స్థాయిలో ఎంపీలను, ఎమ్మెల్యేలను - మిగతా 2వ పేజీలో



# కేసీఆర్‌కు నో ఎంట్రీ

## ఇక నీ జీవితంలో పదవిని కళ్లతో చూడలేవ్

- ఆయన్ను ఇండియా కూటమిలో కలవనివ్వం
- ఆ ఇంటిపైవాలిన కాకి కాంగ్రెస్ గోడపై వాలితే కాల్చి పడేస్తాం
- పన్నెండు సీట్లు వస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా?
- కేసీఆర్.. ఇక నీ జీవితంలో పదవిని కళ్లతో చూడలేవ్
- ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డే
- గుజరాత్ పెత్తనానికి.. తెలంగాణ పౌరుషానికి మధ్య పోరు
- బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు కేసీఆర్ తిట్టే తిట్లే మోదీ తిట్టారు
- జమ్మికుంట, రేగొండ, బాలాపూర్, ఎన్టీఆర్ నగర్‌ల్లో రేవంత్

**కరీంనగర్, భూపాలపల్లి, హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 30:** కేసీఆర్‌ను ఇండియా కూటమిలోకి రానివ్వబోమని.. ఆయనఇంటి మీద వాలిన కాకి కాంగ్రెస్ గోడ మీద వాలినా కాల్చివేస్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెసను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అందుకే ఆయన ఖమ్మం సభలో.. కాంగ్రెసకు ఈ ఎన్నికల్లో 40 సీట్లు రావని, బీజేపీకి 200 సీట్లలోపే వస్తాయని, రాష్ట్రంలో తమకు 12 సీట్లు ఇస్తే సంకీర్ణంలో చేరి నామాను కేంద్రమంత్రి చేస్తామని అన్నారని దుయ్యబట్టారు. "బీఆర్ఎసకు 12 సీట్లు వస్తే కేంద్రంలో అధికారంలోకి వస్తుందా?" అని రేవంత్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో, భూపాలపల్లి జిల్లా రేగొండలో జరిగిన జనజాతర సభల్లో, హైదరాబాద్‌లోని బాలాపూర్, ఎన్టీఆర్‌నగర్‌లో నిర్వహించిన రోడ్‌షోల సందర్భంగా ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ పౌరుషాన్ని గుజరాత్‌కు చేరే విధంగా చాటాలని పిలుపునిచ్చారు. బీజేపీ వాళ్లు సూరత్‌కు పారిపోయే విధంగా తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణకు మోదీ ఇచ్చింది ఏం లేదని, ఇక్కడి (కరీంనగర్) ఎంపీ బండి సంజయ్ తెచ్చింది ఏం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను, 1200 మంది తెలంగాణ బిడ్డల బలిదానాలను అవమానపరిచే విధంగా మోదీ పార్లమెంట్‌లో మాట్లాడితే ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఏం మాట్లాడకుండ మౌనంగా ఎందుకు ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అప్పట్లో.. పేదోళ్ల బిడ్డ అని, గుండో, అరగుండో అని బండికి ప్రజలు ఓటేశారని.. నిజామాబాద్ గుండుగానీ, కరీంనగర్ అరగుండు గానీ తెలంగాణకు తెచ్చింది ఏమి లేదని విమర్శించారు. మోదీ జాతీయ ప్రాజెక్టు ఇవ్వలేదని, ఐటీఐఆర్, కారిడార్ ఇవ్వలేదని, రాష్ట్రానికి ఆయన ఇచ్చింది గాడిద గుడ్డు అని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన సభకు హాజరైన ప్రజలకు గాడిద గుడ్డు అన్ని రాసి ఉన్న ఓ వస్తువును చూపించారు. కర్ణాటకకు చెంబు, ఏపీకి మట్టి, చెంబెడు నీళ్లు ఇచ్చి తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారని ఎద్దేవా చేశారు. అయోధ్య రాముడి కల్యాణానికి 15 రోజుల ముందే ఊరూరా అక్షింతలు పంపిణీ చేశారని, కల్యాణం జరక్కముందే అక్షింతలు ఎక్కణ్నుంచి వచ్చాయని రేవంత్ ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలను దెబ్బతీసేలా ముందస్తుగా అక్షింతలను పంచి శ్రీరాముడిని అవమానించారని మండిపడ్డారు. దేవుడు గుడిలో, భక్తి గుండెల్లో ఉండాలని.. - మిగతా 2వ పేజీలో

# ఓయూ సెలవులపై.. బీఆర్ఎస్ ఫేక్ నోటీసు సృష్టి?

- పోలీసులకు చీఫ్ వార్డెన్ ఫిర్యాదు
- 2023లో కరెంటు, నీటి సమస్యతో ఓయూకు సెలవులు ఇచ్చారు: రేవంత్‌రెడ్డి నాటి నోటీసులను పోస్ట్ చేసిన సీఎం
- ఆ నోటీసు ఫేక్ అన్న బీఆర్ఎస్ ఒరిజినల్ అంటూ మరో నోటీసు తెరపైకి..
- అది బీఆర్ఎస్ సృష్టేనని వార్డెన్ స్పష్టీకరణ

**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 30:** ఉస్మానియా యూనివర్సిటీ వేసవి సెలవుల వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీరును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎండగట్టారు. ఓయూకు మే 1 నుంచి 31వ తేదీ వరకు వేసవి సెలవులు ఇస్తూ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసులను ప్రస్తావిస్తూ కేసీఆర్ సోమవారం 'ఎక్స్'లో విమర్శలు చేయడంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, నీటి కొరత ఉన్నాయనడానికి ఓయూకు సెలవులు ఇవ్వడమే నిదర్శనమని కేసీఆర్ పేర్కొనడం, అయితే ప్రతి ఏటా ఇలాగే సెలవులు ఇస్తామని, కరెంటు, నీటి సమస్యలను ప్రస్తావిస్తామని చీఫ్ వార్డెన్ వెల్లడించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో 2023లో ఓయూకు సెలవులు ఇస్తున్న ట్లు పేర్కొంటూ వర్సిటీ అధికారు లు జారీ చేసిన నోటీసుల కాపీని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అప్పుడు కూడా కరెంటు, నీటి సమస్యలను ప్రస్తావించడం, ఆనాడు కేసీఆర్ ప్రభుత్వమే ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఓయూను మూసేస్తున్నామన్నట్లుగా కేసీఆర్ దివాళాకోరు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డి నకిలీ నోటీసును పోస్ట్ చేశారంటూ బీఆర్ఎస్ పార్టీ కొత్త నోటీసును తెరపైకి తెచ్చింది. గత ఏడాది - మిగతా 2వ పేజీలో




# ఈడీ, ఐటీని దించండి..

- 'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమైతే రేవంత్ రెడ్డిపై దర్యాప్తు చేయించండి
- స్వతంత్ర వ్యవస్థలన్నీ కేంద్రం అధీనంలోకి.. గోదావరి నీటిని కర్ణాటక, తమిళనాడుకు తరలించేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు
- అడ్డగోలు హామీలతో ఓట్లు కొల్లగొట్టి.. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్
- ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఆటోవాలాల బతుకులు ఛిద్రం చేశారు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే గోదాట్లో వేసినట్లే: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్

**కొత్తగూడెం, ఏప్రిల్ 30:** తెలంగాణ ప్రాంతంలోని గోదవరి నదీ జలాలను తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలించేందుకు ప్ర?ధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణలో 'ఆర్ఆర్ ట్యాక్స్'ను వసూలు - 2వ పేజీలో

# రాహులే దేశానికి కాబోయే ప్రధాని ఆయనంటే మోదీ, షాలకు దడ..

- వారి ఆదేశాల మేరకే గాంధీ భవన్‌కు ఢిల్లీ పోలీసులు
- బీజేపీ జేబు సంస్థగా ఈసీ: జగ్గారెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 30:** దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనేనని, ఆయన ప్రధాని అయితేనే దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాల్లోకి వెలుగులు వస్తాయని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. ఈ వర్గాలంతా రాహుల్‌గాంధీ వెంటే ఉన్నారన్న విషయం తెలిసి బీజేపీకి భయం మొదలైందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు తాము వ్యతిరేకం కాదంటూ ఆర్ఎసఎస్ చీఫ్ మోహన్ భగవత్.. మొదటిసారి చెప్పుకోవాల్సిన పరిస్థితి రాహుల్‌గాంధీ వల్లనే వచ్చిందని చెప్పారు. రాహుల్‌గాంధీ ప్రధా ని కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని, దీంతో మోదీ, అమిత్‌షాలో దడ మొదలైందని, అందుకే గాంధీభవన్‌కు ఢిల్లీ పోలీసులను పంపారన్నారు. గాంధీభవన్‌లో మంగళవారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. అబద్ధాలను కూడా నిజం అనట్లుగా మాట్లాడి గోబెల్స్ ప్రచారానికి మోదీ పూనుకున్నారని, పదేళ్లు ప్రధానిగా ఉన్న ఆయన అబద్ధాలు ఆడటం భావ్యమా అని ప్రశ్నించారు. "తాళిబొట్లు తెంచి - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, మే 1, 2024

# తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్!

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే.. రాష్ట్రాన్ని మతపరమైన రిజర్వేషన్లకు ప్రయోగశాలగా మార్చి ఓబీసీలకున్న రిజర్వేషన్ తగ్గించి ముస్లింలకు ఇచ్చిందన్నారు. తెలంగాణలో ఉంటున్న లింగాయత్, మరాఠాల్లోని 26 జాతులను ఓబీసీలను చేర్చని కాంగ్రెస్, ముస్లింలను మాత్రం రాత్రికి రాత్రి ఓబీసీల్లో చేర్చిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బంజారాలను, మాదిగలను మోసం చేశాయని పేర్కొంటూ, ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని మోదీ పేర్కొన్నారు. 'తొలుత రాజ్యాంగంలోని ప్రతీ పేజీలో రామాయణం, మహాభారత చిత్రాలు ఉండేవి. కానీ, యువరాజు ముత్తాత (నెహ్రూ) వాటిని తొలగించారు. ఆ తర్వాత, యువరాజు నానమ్మ (ఇందిర) రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఎమర్జెన్సీ విధించారు. యువరాజు తండ్రి (రాజీవ్‌గాంధీ) మీడియా స్వేచ్ఛను హరించే భయంకర చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. నాడు, బీజేపీ, ఇతర పక్షాలతో కలిసి ఉద్యమించడంతో ఆయన వెనక్కి తగ్గారు. ప్రధాని మన్మోహన్ అధ్యక్షతన క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం కాపీని యువరాజు బహిరంగంగా చింపివేసి రాజ్యాంగాన్ని అవహేళన చేశారు' అని మోదీ విమర్శించారు.

**10న ఎల్బీ స్టేడియంలో మోదీ బహిరంగసభ!**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో బీజేపీ తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 10న ఎల్బీ స్టేడియంలో బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రధాని మోదీ, ఈ సభకు హాజరుకానున్నారు. 8న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మోదీ పర్యటించనున్నారు. వేములవాడలో నిర్వహించనున్న సభలో పాల్గొంటారు.

**నేడు హైదరాబాద్‌లో అమిత్ షా రోడ్ షో**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో రోడ్ షోలో పాల్గొంటారు. లాల్‌దర్వాజలోని మహంకాళి అమ్మవారి ఆలయం నుంచి శాలిబండ సుధా టాకీస్ వరకు ఈ రోడ్ షో కొనసాగనుంది.

## రాహులే దేశానికి కాబోయే ప్రధాని ఆయనంటే మోదీ, షాలకు దడ..

(మొదటి పేజీ తరువాయి)

ముస్లింలకు ఇస్తారంటూ.. ప్రధాని హోదాలో ఉన్న మోదీ చెప్పడం దారుణం. ఆయన వ్యాఖ్యలకు ఆధారం ఏదైనా ఉందా? చూపిస్తే నేను ముక్కు నేలకు రాస్తా! లేదంటే మీరు ముక్కు నేలకు రాయాలి" అంటూ బీజేపీ నేతలకు సవాల్ విసిరారు. మోదీ అబద్ధాలు మాట్లాడుతుంటే ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని నిలదీశారు. ఈసీ ఒక డమ్మీగా, బీజేపీ జేబు సంస్థగా మారిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డిని తిడితేనే టీవీల్లో చూపిస్తరని చెప్పి.. హరీశ్ రావు రేవంత్‌పైన ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నరని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. కేసీఆర్ మాటలకు విలువ లేకుండా పోయిందన్నారు. కాకతీయ, ఉస్మానియా వర్సిటీలను ఆయన ఏనాడైనా సందర్శించారా అని ప్రశ్నించారు. ఆవ వర్సిటీను సందర్శించాక తమను ప్రశ్నలు అడగాలన్నారు. బీజేపీ, కాంగ్రెసలు పుట్టు శత్రువులంటూ మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్ రాజకీయం ముందు బీజేపీ బచ్చా అని ఆయన అన్నారు.

## ఓయూ సెలవులపై.. బీఆర్ఎస్ ఫేక్ నోటీసు సృష్టి?

(మొదటి పేజీ తరువాయి)

సెలవులకు సంబంధించి నోటీసులో కరెంటు, నీటి సమస్య ప్రస్తావనే లేదని పేర్కొంది. దీనిపై ఓయూ చీఫ్ వార్డెన్ స్పందించి.. బీఆర్ఎస్ పోస్ట్ చేసిందే నకిలీ నోటీసు అని తెలిపారు. ఫేక్ నోటీసును సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌పై కేసు నమోదు చేశారు.
**కేసీఆర్ దివాళాకోరు ప్రచారం..:** ఓయూకు సెలవులపై కేసీఆర్ విమర్శలపై సీఎం రేవంత్ 'ఎక్స్'లో స్పందిస్తూ.. కేసీఆర్‌ను చూస్తుంటే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ఉస్మానియా వర్సిటీని మూసేస్తున్నట్లుగా కేసీఆర్ దిక్కుమాలిన ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కేసీఆర్ దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. ఓయూ విషయంలో తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గత మూడు రోజులుగా కేసీఆర్ తీవ్రంగా ప్రయతిస్తున్నారని ఆరోపించారు. వర్సిటీ చీఫ్ వార్డెన్ 2023 మే నెలలోనూ ఇలాంటి నోటీసునే జారీ చేశారని, వేసవి సెలవుల సందర్భంగా 2023 మే 12 నుంచి జూన్ 5 వరకు హాస్టళ్లు, మెస్ మూసివేయనున్నట్లు పేర్కొన్నారని తెలిపారు. ఆ నోటీసులో కూడా విద్యుత్తు, నీటి కొరతల గురించి ప్రస్తావించారన్నారు. అప్పుడు సీఎంగా ఉన్నది కేసీఆరేనని గుర్తు చేశారు. చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసు (నెం.752/సీడబ్ల్యూవో/హెచ్అండ్ఎం/ ఓయూ/ 2023)నూ రేవంత్ పోస్ట్ చేశారు. అయితే ఈ నోటీసే ఫేక్ అంటూ బీఆర్ఎస్ ఆరోపించింది. చీఫ్ వార్డెన్ ఆనాడు జారీ చేసిన నోటీసులో నీటి, కరెంటు కొరత సమస్యలను ప్రస్తావించలేదంటూ మరో నోటీసును బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ 'ఎక్స్'లో షేర్ చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ 'ఎక్స్' హ్యాండిల్‌లోనూ ఇదే ఒరిజినల్ అంటూ ఆ నోటీసును షేర్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పోస్ట్ చేసిన నోటీసూ షేర్ చేశారు.

**సీఎం పోస్ట్ చేసిన నోటీసే నిజమైనది: చీఫ్ వార్డెన్**

బీఆర్ఎస్ పోస్ట్ చేసిన కొత్త నోటీసు.. ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల వద్దకు చేరింది. దీంతో ఓయూ చీఫ్ వార్డెన్ జి.శ్రీనివాసను విద్యార్థి సంఘాలు 'ఏది నిజం.. ఏది ఫేక్' అనే అంశంపై ఆరా తీశాయి. అయితే సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో షేర్ చేసిన 2023 నోటీసు నిజమని, కేవలం సంతకం మినహా నోటీసు నెంబర్ కూడా పెన్నుతో రాయబోమని ఆయన స్పష్టం చేశారు. 2023 నాటి నోటీసు నెంబర్‌ను పెన్నుతో రాయడంతో పాటు నీటి, కరెంటు కొరత సమస్య ప్రస్తావించకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న నోటీసును కొందరు వ్యక్తులు సృష్టించినట్లుగా నిర్ధారించారు. ఫేక్ నోటీసును సృష్టించి ప్రచారం చేస్తూ ఉస్మానియా వర్సిటీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐపీసీ సెక్షన్ల 466, 468, 469, 505(1) కింద క్రిశాంక్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు ఓయూ విద్యార్థుల కోసం వేసవి సెలవుల్లో కూడా హాస్టళ్లు, మెస్ తెరిచే ఉంటాయని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ప్రకటించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వర్సిటీ అధికారుల నిర్ణయంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ఏనాడైనా ఓయూకు వెళ్లారా?: బల్మూరి**

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఏనాడూ ఉస్మానియా వర్సిటీకి వెళ్లలేదని, విద్యార్థుల సమస్యలనూ పట్టించుకోలేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఓయూ సమస్యలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే వర్సిటీ బాధ్యతను తాను తీసుకుంటానని, బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దని ఓయూ విద్యార్థులకు సూచించారు. ఏ సమస్యలనైనా సీఎం, మంత్రులు వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా.. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా వైస్ చాన్సలర్ రవీందర్ వ్యవహరిస్తున్నారని ఓయూ జేఏసీ విద్యార్థి నాయకుడు కోట శ్రీనివాసగౌడ్ ఆరోపించారు. వీసీని వెంటనే భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తుంటే మీరేం చేస్తున్నారు మోదీ జీ?

### కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి, మోదీది ఒకేమాట: కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 30:** 'తెలంగాణలో ఛోటాభాయ్ (రేవంత్‌రెడ్డి) అక్రమంగా డబుల్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తుంటే.. కేంద్రంలో అధికారంలో ఉన్న మీరేం చేస్తున్నారు? మోదీ జీ' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మోదీ తన ప్రసంగంలో డబుల్ ఆర్ ట్యాక్స్ అని పేర్కొనడంపై మంగళవారం ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. 'మీ రాజకీయ ప్రత్యర్థులపై.. కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారు.. మరి ఛోటాభాయ్ నిర్వాకాన్ని ఎందుకు క్షమిస్తున్నారు? ఇప్పుడు డబుల్ ఆర్ ట్యాక్స్ వసూళ్లను చూసీ చూడనట్లు వదిలేస్తే.. రేపు డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మీకు సహకరిస్తాడనేనా?' అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా.. బడే భాయ్ మోదీది, ఛోటాభాయ్ రేవంత్‌ది ఒకే మాట ఒకే బాట అంటూ ఎద్దేవా చేశారు. ఒకరు ప్రాజెక్టును బలిచేయాలని చూస్తుంటే. మరొకరు తమిళనాడు కోసం తాకట్టుపెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దెబ్బతీసే ఈ ఫెవికాల్ బంధంపై యుద్ధానికి తెలంగాణ సమాజం సిద్ధమైందని పేర్కొన్నారు. 'గోదావరి జలాలను తరలించుకుని పోవాలనే కాళేశ్వరంపై ఈ కక్ష., మీకు, మీ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతులపై ఎందుకీ వివక్ష. లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణకు వచ్చారు.. అదే పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలకు పాతరేశారు' అని ఆరోపించారు. తెలంగాణకు విభజన చట్టం తాలూకు హక్కులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అత్యున్నత చట్టసభలో ఇచ్చిన హామీలకే దిక్కులేకపోతే.. సభల్లో బీజేపీ వాగ్దానాలను ప్రజలెలా విశ్వసిస్తారు? అని నిలదీశారు. అవినీతిపరులకు బీజేపీని కేరాఫగా మార్చారని, ప్రత్యర్థులపై కక్షగట్టి పెడుతున్న కేసులను.. ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న అక్రమ అరెస్టులను.. యావత్ భారత సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో దేశం ఎమర్జెన్సీని చూసిందని, ఇప్పుడు బీజేపీ హయాంలో అనధికార ఎమర్జెన్సీని చవిచూస్తోందన్నారు.

## కేసీఆర్‌కు నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి)

కానీ గుండు, అరగుండు బజార్లలో, బస్టాండ్లలో దేవుడి బొమ్మపెట్టి చిల్లర పైసలు అడుక్కున్నట్లు ఓట్లను అడుక్కుంటున్నారని విమర్శించారు.

**కాంగ్రెస్ ఇచ్చిన రిజర్వేషన్లను..**

అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిందని రేవంత్ గుర్తు చేశారు. బీజేపీ మళ్లీ గెలిస్తే దళితులు, గిరిజనులు, బీసీలపై సర్జికల్ స్ట్రైక్ చేసి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని హెచ్చరించారు. రిజర్వేషన్లను ఎందుకు రద్దు చేయాలనుకుంటున్నారో ఈ గడ్డపైకి వస్తున్న మోదీ చెప్పాలని డిమాండ్ చేశారు. తన కోసం ఢిల్లీ పోలీసులు వస్తున్నారని.. పదేళ్లు కేసీఆర్ ఇదే విధంగా ఏసీబీ పోలీసులు, విజిలెన్స్‌తో తనను వేధించి కేసులు పెట్టి జైలుకు పంపిస్తే చివరి ఏమైందని... నడుము విరిగి కేసీఆర్ మూలకుపడ్డారన్నారు. కేసీఆర్, కేటీఆర్ కారు ఖరాబైందని, షెడ్డుకు పోయిన ఆ కారు మళ్లీ రాదని, తూకం వేసి అమ్మాల్సిందేనని ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్, చేవేళ్ల, మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ సీట్లలో బీజేపీని గెలిపించేలా.. ఖమ్మం, నల్లగొండ, మెదక్‌లో బీఆర్ఎసను గెలిపించేలా ఆ పార్టీల మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేస్తానని, వేములవాడ రాజన్న సాక్షిగా చెబుతున్నానన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**అమిత్ షాకు కేసీఆర్ ఆవహించినట్టు..**

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా భూపాలపల్లి జిల్లా రేగొండలో నిర్వహించిన జనజాతర సభలో పాల్గొన్న రేవంత్.. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నా జయశంకర్ పుట్టిన గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా కూడా మార్చలేదని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి రాగానే దానిని నెరవేర్చామని గుర్తుచేశారు. రిజర్వేషన్ల రద్దుకు కేంద్రం చేస్తున్న కుట్ర గురించి ప్రశ్నిస్తే అమిత్‌షాకు కేసీఆర్ ఆవహించినట్టు ఉందని.. అందుకే కేసీఆర్ తరహాలో తనపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధించేందుకు, ఢిల్లీ పోలీసులను గాంధీభవన్‌కు పంపి అరెస్టు చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్ పెత్తనమో, తెలంగాణ ప్రజల పౌరుషమో ఈ ఎన్నికలు తేల్చనున్నాయని అన్నారు. రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర ఈ గడ్డకుందని, ఢిల్లీ పోలీసులనే కాదు.. సరిహద్దుల్లో ఉన్న సైన్యాన్ని తెచ్చుకున్నా భయపడేదేలేదన్నారు. కడియం కావ్యను 2 లక్షల మెజారిటీతో గెలిపించాలని, వరంగల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తానే తీసుకుంటానని ప్రకటించారు. సీఎం సభ సందర్భంగా వేదికపై ఏర్పాటుచేసిన గాడిద గుడ్డు ఆకారం గురించి ప్రజలు విశేషంగా చర్చించుకున్నారు.
**కేసీఆర్ తిట్లే మోదీ తిట్టారు..:** చేవేళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి బాలాపూర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న రేవంత్.. రోజూ తనను కేసీఆర్ తిట్టే తిట్లనే మోదీ తిట్టారని, కేసీఆర్ స్పీచ్‌ను ఎత్తుకపోయి రఘు నందన్‌రావు మోదీకిచ్చిన్నట్లు తనకు అనుమానమున్న దని ఎద్దేవా చేశారు. బస్సుయాత్రలో కేసీఆర్ తాను చేసినది చెప్పుకోకుండా.. వంద రోజుల్లో రేవంత్ ఏమి చేయలేదని, అర్జెంట్‌గా తాను ముఖ్యమంత్రి కావాలంటున్నా రని ధ్వజ మెత్తారు. తాను వందలాది మంది పిల్లలను బలిచ్చిరా లేదని, ఉద్యమం ముసుగులో దోపిడీ చేసి రాలేదని మండిపడ్డారు.

**"అల్లాటప్పాగా రాలే బిడ్డా..**

అనుకుంటే దిగడానికి.. ఏదో తమాషా అనుకుంటున్నావ్.. ఏడాది తిరిగే లోపు మళ్ల సీఎం అయితానని.. ఏడాది కాదు నీ జీవితంలో పదవనేదే లేదు. ఇక పదవిని కళ్లతో చూడలేవ"ని కేసీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబరులో కేసీఆర్ ఓటమితో ఆట అయిపోలేదని.. ఫైనల్‌లో తెలంగాణ వర్సెస్ గుజరాత్ టీమ్ అని.. తెలంగాణ టీమ్‌కు రాహుల్, రేవంత్ కెప్టెన్ అయితే.. గుజరాత్ టీమ్‌కు మోదీ, అమిత్ షా కెప్టెన్‌లని సీఎం అన్నారు. ఈ ఆటలో గెలువలేనని మోదీకి తెలిసే.. రాష్ట్రానికి ఢిల్లీ పోలీసులను పంపారన్నారు. దాడులు చేసి, కేసులు పెట్టి వేధిస్తే కేసీఆర్‌కు పట్టిన గతే మోదీకి పడుతుందన్నారు. తెలంగాణోళ్లకు గాడిద గుడ్డు.. గుజరాత్‌కు బంగారు గుడ్డా? అని విమర్శించారు. "నన్ను తిట్టనీకి ఢిల్లీ నుంచి ఏడు విమానాల్లో రావాలా.? ఇక్కడ ఉన్న కేసీఆర్, మీ కిషన్‌రెడ్డి చేస్తున్నదదే కదా?" అని మోదీని ఉద్దేశించి రేవంత్ వ్యాఖ్యానించారు.

## ఈడీ, ఐటీని దించండి..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారంటూ మోదీ అన్నారని.. అదే నిజమైతే ఈడీ, ఐటీ అధికా రులతో సీఎం రేవంత్ రెడ్డిపై దర్యాప్తు జరిపిస్తారా? అని ప్రశ్నించారు. దేశంలో గత పదేళ్లుగా మోదీ దుర్మార్గమైన పాలన కొనసాగించారని ఆరోపించారు. స్వతంత్రంగా వ్యవహరించే వ్యవస్థలన్నింటినీ కేంద్ర సర్కారు తన అధీనంలోకి తెచ్చుకొని ఇష్టారీతిగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలతో అరచేతిలో వైకుంఠం చూపి, ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీల కథ ముగిసిపోయిందని... లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓట్లు వేస్తే.. గోదావరిలో వేసినట్లేనని చెప్పారు. ఎన్నికల్లో.. అటు కేంద్రంలో ఉన్న బడాభాయ్‌ని, రాష్ట్రంలో ఉన్న చోటాభాయ్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి కొత్తగూడెంలో నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ ప్రసంగించారు. పాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలో జిల్లాలను తాము పెంచామని.. అయితే ఆ పెంచిన జిల్లాలను తీసేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా రేవంత్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 'రైతుబంధు వచ్చిందా? కల్యాణ లక్ష్మి వచ్చిందా? తులం బంగారం అన్నారు.. ఇచ్చారా? మహిళలకు రూ.2,500 వస్తున్నాయా? రూ.2లక్షల రుణం మాఫీ చేశారా?.. అని ప్రజలను ప్రశ్నించారు. రాష్ట్రంలో సాగు కోసం 24 గంటల విద్యుత్తు ఇవ్వడం లేదని, తమ హయాంలో రెప్పపాటు కూడా కరెంట్ పోలేదని పేర్కొన్నారు. రైతుల పొలాలు ఎండిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. స్కాలర్‌షిపలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ రావడం లేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటుచేసి, ఆటోవాలాల బతుకులను ఛిద్రం చేశారని, వారు ఆత్మహత్య చేసుకునే స్థాయికి పరిస్థితిని తీసుకొచ్చారని విమర్శించారు. సింగరేణి బొగ్గుబావులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని, దీన్ని తాము వ్యతిరేకించి పోరాటం జరపడం ద్వారా సింగరేణి సంస్థను కాపాడామని చెప్పారు. అన్ని రకాలుగా సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేశామని పేర్కొన్నారు. స్థానిక రైతాంగం కోసం సీతారామప్రాజెక్టును అద్భుతంగా నిర్మించామని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను గెలిపిస్తే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడతారని హెచ్చరించారు. కాగా యాత్ర సందర్భంగా కొత్తగూడెంలో కేసీఆర్ బస్సు పై నుంచి కిందపడబోయారు. గుర్తించిన సిబ్బంది కేసీఆర్‌ను పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది. కార్నర్ మీటింగ్ అనంతరం కొత్తగూడెంలోని ఇల్లెందు అతిథి గృహంలో రాత్రి బసచేశారు. బుధవారం ఉదయం కొత్తగూడెం నుంచి కేసీఆర్ మహబూబాబాద్ నియోజకవర్గానికి వెళ్లనున్నారు. కాగా సోమవారం రాత్రి ఖమ్మంలో బస చేసిన కేసీఆర్, సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు ఇంటికి వెళ్లారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను కేసీఆర్ పరామర్శించారు.

## రైతుల అభివృద్ధికి కృషి చేస్తా

### బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి



**చేవెళ్ల, ఏప్రిల్ 30:** ఎన్నికల్లో తనను గెలిపిస్తే రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో రైతు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, దేశంలో రైతులందరినీ ధనవంతులు చేయాలని ప్రధాని నరేంద్రమోదీ అనేక పథకాలు చేపట్టారని చెప్పారు. ఫసల్‌భీమా, కృషిసిందాయ్, కిసాన్ సమ్మాన్, వంటి పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ పథకాలను తెలంగాణ రైతాంగానికి అందకుండా చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలకు మద్దతు ధర కల్పించిందన్నారు. చేవెళ్ల ప్రాంతంలో రైతుల సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. చేవెళ్లను మిల్లెట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో బీజేపీ విజయఢంకా మోగిస్తుందన్నారు. నరేంద్రమోదీ మరోమారు ప్రధాని అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎసను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. బీజేపీ అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. బీజేపీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో పరిధిలో బీజేపీ బలంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి, ఆంజన్‌కుమార్‌గౌడ్, విఠల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు మధుసుదన్‌రెడ్డి, కిరణ్, పాండురంగారెడ్డి, రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శివానందం, మండల నాయకులు కుంచం శ్రీనివాసగుప్తా, ఆంజనేయులుగౌడ్, దేవుని శర్వలింగం, కె.వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, నాగర్జున్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, చందు, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేవెళ్ల మండలంలోని రేగడిఘనాపూర్, కౌకుంట్ల, బస్తేపూర్, మీర్జగూడ, దేవునిఎర్రవల్లి, అంతారం తదితర గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వందలాది మంది బీజేపీలో చేరారు.

## చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి



**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 30:** కరీంనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండని ప్రజలను బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బి వినోద్‌కుమార్ కోరారు. మంగళవారం ఆయన కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు కరీంనగర్‌కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తెచ్చి అభివృద్ధి చేశానన్నారు. రైతుకు పెట్టుబడి ఇచ్చే ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేదని, కేసీఆర్ సర్కార్ మాత్రమే ఇచ్చిందని అన్నారు. రైతులకు నార్లు పోసేటప్పుడు ఇవ్వాల్సిన డబ్బులు వరి కోతల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని మండిపడ్డారు. రైతు బీమా కూడా ఇవ్వడం లేదన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు, చెరువులు ఎండాయని, కాంగ్రెస్ అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు వచ్చిదని అన్నారు. ఐదుగురు ఎంపీలు గెలిచి 2004లో పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడామని గుర్తు చేశారు. ఆంధ్రాలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్‌రెడ్డి కలిసి మళ్లీ తెలంగాణను ఆంధ్రలో కలిపే కుట్ర చేస్తారని అన్నారు. మరో రెండేళ్లలో ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసే కుట్రలు చేస్తున్నారని, అది జరగనివ్వబోమన్నారు. నదుల అనుసంధానం పేరుతో కేంద్రం కుట్ర రాజకీయాల చేస్తున్నారని, బండి సంజయ్ ఎప్పుడైన తెలంగాణ కోసం పార్లమెంట్‌లో మాట్లాడలేదన్నారు. బండి సంజయ్ ఒక్క గుడి, బడి తేలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవవర్గం పరిధిలో జాతీయ రహదారులు తెచ్చానని అన్నారు. నలుగురు బీజేపి ఎంపీలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు గెలిచి ఒక్కసారి కూడా నవోదయ పాఠశాల కోసం మాట్లాడలేదన్నారు. బండి సంజయ్ ఒక్కసారి కూడా ప్రదాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి సమస్యలు చెప్పలేదని విమర్శించారు. కరీంనగర్‌లో 50 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం కడుతున్నామన్నారు.

**గులాబీ జెండాతోనే తెలంగాణ అభివృద్ధి: గంగుల**

ఎంపీలు గెలిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యేగంగుల కమలాకర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పచ్చగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# డప్పు దరువులతో ధూంధాంగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 30) : 125 – గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండ, నరసింహ బస్తి, రావి నారాయణరెడ్డి నగర్, కట్ట మైసమ్మ బస్తి, దేవేందర్ నగర్ లలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకపక్క హైదరాబాద్ శివారులోని బస్తీలల్లో, కాలనీలలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పిస్తూ మరోపక్క సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వము ఏర్పాటు అయిన మొదటి నెలనే దాదాపు 46 లక్షల పంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లను ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేటికీ ఏ ఒక్కరికి 15 రూపాయలు వేసిన పాపానా పోలేదన్నారు. ఇటువంటి నాయకుల వల్ల తెలంగాణ ప్రజలకు ఇటువంటి ఉపయోగం లేదని కేంద్రంతో కొట్లాడి మన నిధులను మనము తెచ్చుకుంటేనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. కాబట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మన నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి ని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఫాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నాయకులు శివ ముదిరాజ్, అజయ్ ప్రసాద్, చెట్ల వెంకటేష్, లక్ష్మణ్, తారా సింగ్, హుస్సేన్, షాకీర్, సంధ్యారెడ్డి, సమ్మయ్య యాదవ్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, చిన్న చౌదరి, నారాయణ, విటల్, నరసింహ, బాబీ చౌదరి, జునైద్, చందు ముదిరాజ్, మామి, నవీన్, దుర్గా, ఊర్మిళ, షమీమ్, షాదీదా బేగం, ప్రసాద్, శేఖర్, రాజా భాయ్ తదితరులు పాల్గొన్నారు.






## వెంకటగిరిలో జోరుగా బిజెపి బూత్ స్థాయిలో ప్రచారం

జూబ్లీహిల్స్ 30 ఏప్రిల్( వాయిస్ టుడే ) యూసఫ్ గూడా డివిజన్, వెంకటగిరి లో స్రవంతి నగర్ భగవతి నగర్ వెంకటగిరి మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో, కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ జి కిషన్ రెడ్డి గారికి మద్దతుగా ఎలక్షన్ ప్రచారం నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు, ఈ కార్యక్రమంలో భూస్థాయిలో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురభి నవీన్ రావు, యూసఫ్ గూడా డివిజన్ బిజెపి ఎన్నికల ఇంచార్జ్, వీరితోపాటు పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు బరిగల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, బూత్ కోఆర్డినేటర్స్ సుందర్, బూత్ అధ్యక్షులు విజయ, సుమంత్, తదితరులు పాల్గొన్నారు బూత్ 181,186 జోరుగా ప్రచారం జరిగింది త్వరలో జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో కిషన్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసినారు.



## ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి ని పార్లమెంటుకు పంపుదాం

### సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 30) : మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు మంగళవారం 130 – సుభాష్ నగర్ డివిజన్ మరాఠీ బస్తీ నందు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలను గెలిపించడం ద్వారా సుభిక్షంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎడారిగా మారిందని ప్రజా సంక్షేమాలు అటకెక్కాయని తిరిగి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు మంగ, నాయకురాలు అమృత, వరలక్ష్మి, జ్యోతి, లక్ష్మి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ నాగదేవత అమ్మవారి అష్టమ వార్షికోత్సవం



శేరిలింగంపల్లి : ఏప్రిల్ 30(వాయిస్ టుడే) వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ , సుమిత్ర నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ నాగదేవత అమ్మవారి అష్టమ వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ , నాయి నేనీ చంద్రకాంత్ రావు,అల్లం మహేష్ , ఆలయ కమిటీ మెంబర్స్ నర్సయ్య, బాలరాజు, నర్సింహ చారి, కృష్ణం రాజు, యాదగిరి, వేణు ,సత్యనారాయణ, ఉమపతి, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, బాలకృష్ణ, అనిల్ కుమార్, రమేష్, శ్యామ్, లక్ష్మణ్, మరియు నరేందర్, ప్రభు, శ్రీహరి, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించిన సాయి రామా హై స్కూల్ విద్యార్థులు....

**100% ఉతిన్నత సాధించిన విద్యార్థులు**

**ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సాయిరామ పాఠశాల మేనేజ్మెంట్**

రంగారెడ్డి 30 ఏప్రిల్ (వాయిస్ టుడే) రంగారెడ్డి/ హైదరాబాద్:30.4.2024 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఆఫీస్ పెట్ ప్రేమ్ నగర్ కి చెందిన సాయిరామ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు 100% ఉత్తీర్ణతతో ఆఫీస్ పెట్ డివిజన్లో రికార్డు సృష్టించారు. సానియా 9.7, రాగిణి 9.5, శిఖ 9.5 ,రాజేష్ 9.5, మాలన్ 9.3, ప్రతిభ 9.3, మౌనిక 9.2, హబీబా 9.0, నస్ర 8.8 ,ముస్కాన్ 8.7.ఈ సందర్భంగా అత్యధిక జిపిఎ సాధించిన విద్యార్థులను పాఠశాల మేనేజ్మెంట్ మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల మేనేజ్మెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పదో తరగతి పరీక్ష ఫలితాలు మాదిరిగానే రాబోవు రోజుల్లో ఉన్నత స్థాయి విద్యను అభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తేవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు జహంగీర్, రహీం, శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణతో పాఠశాలలో నేర్చుకున్న విద్యా ,బుద్ధులతో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు కోరారు.



## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఆలేరు నియోజకవర్గం లోని యాదగిరిగుట్ట పట్టణం నుండి ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంనుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో బీమా గోని సంతోష్.నరేష్,రాము,సారయ్య,అంకం మోహన్,సంపత్,కృష్ణా మూర్తి.. తదితరులు కాంగ్రెస్ లోకి చేరారు. యాదగిరిగుట్ట పట్టణం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో బిఅరెస్ పార్టీ యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షుడు,మాజీ ధర్మ కర్త పేలిమెల్లి శ్రీధర్ గౌడ్,ఆరవ వార్డు అధ్యక్షుడు శివరాత్రి నరేష్,12వవార్డు అధ్యక్షుడు గుండ్లపల్లి లింగం గౌడ్,1వార్డు అధ్యక్షుడు హరేకర్ లకన్,బిఅరెస్ పార్టీ నాయకుడు రాజ్ కోటి,టౌన్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ తో పాటు తదితరులు ,సుమారు 100మంది బీఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్‌లోకి చేరారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

శేరిలింగంపల్లి : ఏప్రిల్ 30(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కూకట్పల్లి డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి మరియు విట్టల్ సుమారు 500మంది ప్రజా నాయకుడి వెంటే నడుస్తామని,కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం గ్రహించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేస్తామని,పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరి కృషి రేపటి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,నల్ల సంజీవ రెడ్డి,కృష్ణ ముదిరాజ్,మరేళ్ల శ్రీనివాస్,ఏకాంత్ గౌడ్,బాష్పక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురి కాలనీ శిరిడి సాయిబాబా ఆలయంలో అంగరంగ వైభవంగా రజతోత్సవ కార్యక్రమాలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలోనీ సాయిబాబా ఆలయ రజితోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లు ఉన్నారు. షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన 1001 కలశాల పూజ చండీ హెూమం కార్యక్రమాల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అదేవిధంగా భక్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బొమ్మలరామారం మండల మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మాజీ ఎంపీపీ బోల్లంపల్లి తిరుపతి రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తిరుపతి రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బొమ్మలరామారం మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేసి గెలిపించండి

### ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉప్పల్ శ్రీ వెంకటేశ్వరా కాలనీలో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం పరమేశ్వర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బజార్ జగనాథ్ గౌడ్,ఈగ అంజన్న,తుమ్మల దేవి రెడ్డి లింగంపల్లి రామకృష్ణ,సుంకు శేఖర్ రెడ్డి,వర్కల మధన్ గౌడ్,కడప నర్సింగ్,బకారం అరుణ్,తోకట రాజు,గౌరిగే నగేష్, గౌరిగే మహేష్,రామ్ రెడ్డి, సిలివేరు ప్రేమ్, కుమార్,నాగుర్ బాషా,మహంకాళి రాజు,జనగాం రామకృష్ణ,గుదా భాస్కర్, వెంకటేష్ సెట్,అన్వార్ భాయ్,ఆల్వాల భాస్కర్,బుడిగే మల్లేష్,అలుగుల అనీల్ కుమార్ ఈగ రాజేష్,త్రైసీన్,తీగ గిరి,మాశెట్టి రాఘవేంద్ర గుప్తా, మంద సుమన్,నవీన్,రెడ్డి,భూత్కూర్ రాజు,పన్ల బాలయ్య,కావాలి రాము, కావాలి రాజు,సుబ్బా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చిన్న,గూడూరు మధుసూదన్ రెడ్డి, నవీన్, నర్సింహా రెడ్డి,సాయి, మీనపల్లి కిషోర్,మారేష్, అఫ్జల్, సారంగా రాజు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి, బాబు,చిన్న, కావాలి రాజు, సురేష్, వీరేష్, పీరప్ప,రేణుక ,కవిత ,పీరంభి ,అనిత ,రుతమ ,సుశీల , మమతా, సుష్మ, స్వరూప, సుష్మిత, నాని, పీరంబీ,తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 1 మే 2024



## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

జూబ్లీహిల్స్ 30 ఏప్రిల్ (వాయిస్ టుడే) : బోరబండ డివిజన్లోని సైట్ త్రీ వీకర్ సెక్షన్ లోని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ ను ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి  వెళ్లి ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందించిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ వారు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీలకు పంచి పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల స్కీం ప్రజలకు అమలు ముందుంటుందని బాబా ఫసియోద్దీన్ అన్నారు కాంగ్రెస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందని అన్నారు ..కార్యక్రమంలో  కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## గత కొన్ని సంవత్సరాలుగా ప్రముఖ ఛానల్లో పనిచేస్తూ మృతిచెందిన ఈటీవీ రఘు నెల మాసికాలు

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 30( వాయిస్ టుడే) బోరబండ సైట్ 3  లోని పెద్దమ్మ నగర్ లో వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్, సనత్ నగర్, ఖైరతాబాద్, మాదాపూర్ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు మృతి చెందిన రఘుకు బామ్మర్ది అయిన సత్యం మాట్లాడుతూ రఘు ఎంతో విలువలు కలిగిన వ్యక్తి అని, నిత్యం పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా ఆయన పనిచేస్తున్న ఛానల్ నుండి పనిచేశారని ఆయన పేర్కొన్నారు. రఘు  ముక్కు సూటితనం  కలిగిన వ్యక్తి అయినప్పటికీ ఎంతోమంది రాజకీయ నాయకులు, జర్నలిస్టులు ఆయన వ్యక్తిత్వాన్ని ఇష్టపడే వారన్నారు. ఆయన లేని లోటు జర్నలిస్ట్ లోకానికి తీరనిదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



## బోరబండ స్మశాన వాటిక పనులు పుణ: ప్రారంభం

జూబ్లీహిల్స్ 31 ఏప్రిల్ (వాయిస్ టుడే) : బోరబండ సైట్ 3లో ఉన్న స్మశాన వాటిక పనులు  పుణ  ప్రారంభించారని అధ్యక్షుడు వేముల యాదయ్య తెలిపారు: పీజేఆర్ ఎస్ పి ఆర్ హిల్స్ లో మధు బస్తీల ఐక్యత సంక్షేమ సంఘం వారు సైడ్ త్రీ బోరబండ లో ఉన్న స్మశాన వాటికకు లోకాయుక్త కోర్ట్ సహకారంతో ఒక్క కోటి 75 లక్షలు పనులను మంజూరు చేయించారని తెలిపారు .గత కొన్ని రోజుల క్రితం పనులు ఆగివడం జరిగిందని మార్చి 30వ తేదీ నుండి పనులు జరుగుతున్నాయని తెలిపారు: వేముల యాదయ్య అధ్యక్షులు చైర్మన్ సీతారాం రెడ్డి తెలిపారు.



## కేసీఆర్‌కు దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టి విద్యార్థులతో చర్చించాలి

### వలిగొండ నరసింహ డిమాండ్

సికింద్రాబాద్, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టి విద్యార్థులతో చర్చించాలని ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఏనాడు ఓయూ గురించి మాట్లాడని కేసీఆర్, ఇప్పుడు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. నీటి, కరెంట్ సమస్య కారణంగా సెలవులు ప్రకటిస్తూ హాస్టల్స్ ఖాళీ చేయాలని  అధికారులు జారీ చేసిన నోటీసును కెసిఆర్ రాజకీయం చేశాడన్నారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వలిగొండ నరసింహ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యార్థులు హాస్టల్స్ ఖాళీ చేయాల్సిన పనిలేదని చెప్పారని గుర్తు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఓయూ విద్యార్థుల తరఫున నరసింహ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఇప్పుడు పోయిలో నీటి కరెంటు సమస్య అంటూ కెసిఆర్ రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడో కూర్చుని రాజకీయం చేయడం కాదని, కెసిఆర్ కు దమ్ముంటే  ఓయూ కి వచ్చి సమస్యలపై విద్యార్థులతో చర్చించాలని సవాల్ విసిరారు. ఎన్ని అసత్య ప్రచారాలు జరిగిన రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థి లోకం కాంగ్రెస్  ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచి గెలిపించుకుంటామని చెప్పారు. సమావేశంలో పార్థు, నందు, శివ, వీరేష్, మహేష్, సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూను విధ్వంసం చేసిందే కెసిఆర్: ఏఐఎస్ఎఫ్

### రాజకీయ ప్రయోజనం కోసం ఓయూను వాడుకోవడం సిగ్గుచేటు: ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య



సికింద్రాబాద్, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): గడచిన పదేళ్ల పాలనలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉస్మానియా యూనివర్సిటీని  విధ్వంసం చేసిందని పలువురు విద్యార్థి నాయకులు మండిపడ్డారు. అధికారంలో ఉన్న పదేళ్లలో ఏనాడు గుర్తుకురాని ఓయూ, కెసిఆర్ కు ఇప్పుడు గుర్తుకు రావడం సిగ్గుచేటన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో నీటి సమస్య, కరెంటు కొరత పై బిఆర్ఎస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న రాజకీయం, వాస్తవాలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓయూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నిన్న ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం లో భాగంగా మే 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు  హాస్టల్ మెస్సులను మూసివేస్తున్నామని ఇచ్చిన  నోటిఫికేషన్ ను  కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్దేశపూర్వకంగానే రాజకీయం కోసం వాడుకుంటూరని చెప్పారు. గత సంవత్సరం కూడా వాటర్, కరెంటు కొరత కారణంగా సెలవులు ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఓయులో సమస్యలు వచ్చాయని చెప్పడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే ఓయూ ను ఆక్స్ఫర్డ్, హార్వర్డ స్థాయిలో తీర్చిదిద్దుతానని మాట ఇచ్చిన కెసిఆర్ ఉన్న యూనివర్సిటీని నాశనం చేశాడన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక్కరోజు కూడా ఓయూ ను సందర్శించలేదని, ఓయూ 100 సంవత్సరాల ఉత్సవాల సమయంలో కనీసం మాట్లాడలేదని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా ఓయూకు అవసరమైన నిధులు కేటాయించకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా, మౌలిక వసతులు కల్పించకుండా కొత్త హాస్టల్, భవనాలు నిర్మించకుండా విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వకుండా ఫీజులు పెంచి ప్రభుత్వ విశ్వవిద్యాలయలను నిర్వీర్యం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. తక్షణమే కేసీఆర్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓయూ పేరుతో రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఓయూ సమస్యల పైన వెంటనే స్పందించి హాస్టల్ మెస్సులను యధావిధిగా కొనసాగిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి ఆరెకంటి భగత్, నాయకులు అంజి, శివ, శేఖర్ పాల్గొన్నారు.

## ఓయూ వీసీని  డిస్మిస్ చేసి  తక్షణమే విచారణ జరిపించాలి: కోట శ్రీనివాస్ గౌడ్



సికింద్రాబాద్, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ ను తక్షణమే డిస్మిస్ చేసి  విచారణ జరిపించాలని ఓయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు, పరిశోధక విద్యార్థి కోట శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. నీటి, కరెంటు కొరత కారణంగా సెలవులు ప్రకటిస్తున్నామని చీఫ్ వార్డెన్ పేరుతో జారీ చేసిన నోటీసు వెనక యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ ల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కోట శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ అధికారంలో ఉన్న గత ఏడాది నెలలో కూడా నీళ్లు, కరెంట్ కొరత కారణంగా హాస్టల్లను మూసివేస్తున్నట్టు  చీఫ్ వార్డెన్ ఒక ప్రకటన జారీ చేశాడని గుర్తు చేశారు. పోలీసులతో బలవంతంగా తాళాలు వేయించి, విద్యార్థులను పోలీసులతో ఖాళీ చేయించిన నీచమైన చరిత్ర యూనివర్సిటీ వీసికి ఉందన్నారు. తొమ్మిది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అధిక ఫీజులు, అధ్యాపకుల కొరత, పోలీసు పహారా మధ్య ఉస్మానియా యూనివర్సిటీని పూర్తిగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అండతో గడచిన మూడేళ్లుగా వీసీ రవీందర్ యాదవ్ యూనివర్సిటీని విధ్వంసం చేశాడని ఆరోపించారు. యూనివర్సిటీలో పోలీసుల జోక్యాన్ని తీసుకొచ్చి, ప్రశ్నిస్తే కేసులు అన్న చందంగా వ్యవహరించాడన్నారు. నియామకాలు అనె మాటే మరిచి, సీనియర్ ప్రొఫెసర్స్ ప్రమోషన్లలో అవకతవకలు, అక్రమ కట్టడాలు, భూములు లీజుకు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టాడని, వీటిపై తక్షణమే విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రధాని నరేంద్ర మోడీ హ్యాట్రిక్ పక్కా: కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, ఏప్రిల్ 30(వాయిస్ టుడే ప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోడీ హ్యాట్రిక్ పక్కా అని సికింద్రాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి  కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దాదాపు నాలుగు వందల సీట్లతో  మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్నిక కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.  పార్లమెంట్ ఎన్నికల  ప్రచారంలో భాగంగా మంగళవారం మెట్టుగూడ, అడ్డగుట్ట, లాలాగూడ రైల్వే వర్క్ షాప్ వద్ద కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లాలగూడా రైల్వే వర్క్ షాప్ వద్ద  గేట్ మీటింగ్లో రైల్వే ఉద్యోగులతో కలిసి ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ సమర్థవంతమైన పరిపాలనను రైల్వే ఉద్యోగులు అందరు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర  మోడీ  ఎన్నిక ఖాయమని చెప్పారు. తనను సికింద్రాబాద్ పార్లమెంటు నుంచి మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం అడ్డగుట్ట పరిధిలోని సాయి నగర్ చంద్రశేఖర్ నగర్ తదితర బస్తీలో కిషన్ రెడ్డి పాదయాత్ర చేశారు. స్వయంగా ఓటర్లను కలుసుకొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దారిలో వెళ్తున్న ఒంటరి వృద్ధురాలి మెడలోంచి నగల దోపిడీ

### దోపిడీకి పాల్పడ్డ నిందితుడు అరెస్ట్

సికింద్రాబాద్:, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): రోడ్డుపై నడుస్తున్న మహిళ పై దోపిడీకి పాల్పడ్డ నిందితున్ని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని వద్దనుండి రూ, 20000 విలువచేసే (ఇయర్ రింగ్స్,మాటీలు) బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపి జగన్ వివరాలు వెల్లడించారు. నార్త్ లాలాగూడ, ఇందిరానగర్ కు చెందిన వి.శాంతమ్మ (65), తనకి కల్లు తాగే అలవాటు ఉండటంతో ఏప్రిల్ 27 తేదీన ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి నడుచుకుంటూ లాలాపేట సమీపంలోని కళ్ళు దుకాణానికి వెళ్లి కల్లు తాగింది. కళ్ళు తాగిన తర్వాత కళ్ళు తిరగడంతో తార్నాక వైపు వెళ్లి, అక్కడి నుండి అడిగ్మెట్ మంత్రం వైపు నడుచుకుంటూ వెళ్ళింది. తిరిగి సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తిరిగి వస్తుండగా హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే నిందితుడు మాణికేశ్వరి నగర్



ప్రాంతానికి చెందిన ఓర్సు గిరి (38) మహిళ పై నుండి ఇయర్ రింగ్స్, మాటీలను  లాక్కొని పారిపోయాడు.  దీంతో ఆమె చెవులకు గాయాలయి రక్తం కారడంతో పెట్రోల్ బంక్ వద్ద స్పృహ కోల్పోయి పడిపోయింది. చుట్టుపక్కల వారు గమనించి 108 కు సమాచారం అందించి, గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, మంగళవారం మధ్యాహ్నం సమయంలో నిందితుని తన ఇంటి వద్ద పట్టుకున్నారు. పిఎస్ కు తీసుకొచ్చి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. నిందితుడు లేబర్ కావడంతో మద్యానికి అలవాటు పడి చెడు అలవాట్లకు బానిసయ్యాడు. తన అవసరాలకు డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా సంపాదించాలని ఆలోచనతో నేరాలకు పాల్పడ్డట్టు తెలిపారు. సమావేశంలో ఓయూ ఇన్స్పెక్టర్ రాజేందర్, డి.ఐ ప్రదీప్ కుమార్, ఎస్సై రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో పరిశోధక విద్యార్థుల వెతలు

**ప్యానల్ ఎంపికలో అధికారుల తీవ్ర జాప్యం**

**అధికారుల సమన్వయ లోపంతో నష్టపోతున్న పిహెచ్డి విద్యార్థులు**

**కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకోని అధికారులు**

**ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామంటూ విద్యార్థుల ఆవేదన**



సికింద్రాబాద్ ఏప్రిల్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో పరిశోధక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశోధనా గ్రంథం సమర్పించి నెలలు గడుస్తున్నా ప్యానల్ ఎంపికలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్లు తీవ్ర జాప్యం చేస్తుండడం వారి పాలిట శాపంలా మారింది. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని పరిశోధకులు వాపోతున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపంతో తాము నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీహెచ్డీ పొందడంలో ఆలస్యమవుతుండడంతో ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని విలపిస్తున్నారు. దీనిపై వర్సిటీ ఉన్నతాధికారులు స్పందించి, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**కష్టనష్టాలకోర్చి పరిశోధనలు పూర్తి....**

సాధారణంగా అన్ని సబ్జెక్టులతో పోలిస్తే ఇంజినీరింగ్ విభాగాలలో పీహెచ్డి సీటు పొందడమే కష్టతరం. అటువంటి పీహెచ్డి సీటును పొంది, ఎన్నో వ్యయప్రయాసలు, కష్టనష్టాలకోర్చి పరిశోధన పూర్తి చేసినా పట్టా పొందడం గగనంగా మారుతోంది. ల్యాబ్లలో సంవత్సరాల తరబడి గడిపి, పర్యవేక్షక ప్రొఫెసర్ ఆధ్వర్యంలో పరిశోధనా గ్రంథం రూపొందించినప్పటికీ, విభాగాలలో ఉన్న రాజకీయాల వలన బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) చైర్మెన్ నిర్లక్ష్యం కారణంగా పరిశోధనా గ్రంథాలను మూల్యాంకనం చేసేందుకు ఇతర యూనివర్సిటీల ప్రొఫెసర్లకు పంపడంలో జాప్యం జరుగుతోంది.

**అధికారులకు గడువు లేకపోవడమే వరం.**

ప్రస్తుత ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజుల్లోనే పీహెచ్డి పూర్తి చేసేందుకు నిర్దిష్టమైన గడువు విధించారు. దేశంలో ఏ యూనివర్సిటీలోనూ ఇటువంటి గడువు లేకపోవడం గమనార్హం. ఆరేళ్లలో విద్యార్థులు తమ పరిశోధనలను పూర్తి చేయాలని అధికారులు నిర్దేశించారు. విద్యార్థులకు గడువు విధించిన అధికారులు సంబంధిత పరిశోధనా గ్రంథాలను మూల్యాంకనం కోసం పంపేందుకు మాత్రం ఎటువంటి గడువు విధించకపోవడం విశేషం.

**చర్యలు తీసుకుంటారో చూడాలంటున్న ఆధ్యాపకులు...**

ఆర్ట్స్ కళాశాలలోని ఎకానమిక్స్ విభాగంలో ఇటీవల పరిశోధక విద్యార్థులను తమ పరిశోధన గ్రంథాలు సమర్పించడంలో విభాగం హెడ్ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదు మేరకు దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఆరోపణలపై విచారణ జరిపి, అవి నిజమేనని తేలడంతో పరిశోధనా గ్రంథాలు సమర్పించే బాధ్యతల నుంచి ఆయనను తప్పించి, సంబంధిత డీన్కు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ కళాశాల పరిశోధక విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలని కొంతమంది అధ్యాపకులు చర్చించుకుంటున్నారు.

అన్ని రకాలుగానూ నష్టపోతున్నాం, న్యాయం చేయాలని కోరుతున్న పరిశోధకులు సమాజానికి ఏదో మంచి చేయాలనే ఉద్దేశంతో ఎంతో కష్టపడి పరిశోధనలు చేసి, తాము అన్ని రకాలుగానూ నష్టపోతున్నామని పరిశోధక విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. పీహెచ్డి లు పూర్తి చేసినప్పటికీ, తమ పరిశోధనా గ్రంథం మూల్యాంకనానికి వెళ్లకపోవడంతో ఉపాధి అవకాశాలు సైతం దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఒకరిపై ఒకరు నెపం నెట్టివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎంపీ ఎన్నికల్లో ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**తొర్రూరు డివిజన్ కేంద్రంలో భారీ ర్యాలీ**

**నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే లక్ష్యం**

**కల్పన ప్రచారంతో వరంగల్ పార్లమెంట్ యువతలో ఒక నూతనఉత్సాహం**

**ప్రచారంలో కల్పనకు బ్రహ్మరథం పడుతున్న మహిళాలోకం**

**బీ ఎస్ పీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి పంజా కల్పన**



తొర్రూరు వాయిస్ టుడే ఏప్రిల్ 30: నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని, వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో ఆధరించి ఆశీర్వదించాలని బీఎస్పీ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి పంజా కల్పన అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో పంజా కల్పన గెలుపు కోరుతూ 500మంది తో పాల కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంజా కల్పన ఒక వ్యక్తి కాదు మీ అందరి బలంతో కూడిన శక్తిగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలనలోనే మనకు సున్నం పెట్టింది. దగాకోరు దయాకర్ రావు తనకు అన్యాయం చేశారని అయినా నిరుత్సాహ పడకుండా తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నానని, మీ ప్రాంత బిడ్డను అక్కున చేర్చుకొని ఆదరించాలని కోరారు. ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటేస్తే దళిత దొర అహంకారానికి ఓటు వేసినట్టే అన్నారు. ప్రజలందరి అందరి కష్టకాలంలో పాలు పంచుకుంటా ననీ, ఎంపీ ఎన్నికల్లో ఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి ఆదరించి ఆశీర్వదించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

గత మూడు నెలల నుండి వరంగల్ పార్లమెంట్ లోగలఏడునియోజకవర్గాల ల్లో ప్రచారం చేపడుతూ వివిధ సామాజిక వర్గాలను కలుస్తూ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రచారంలో ముందుకుకొనసాగుతున్నానని, తను చేపట్టిన ఉపాధ్యాయ వృత్తిని పక్కనపెట్టి ప్రజా సంక్షేమమే ద్యేయంగా ముందుకు వచ్చి ప్రజా క్షేత్రంలో తిరుగుతూ ప్రజల ఆదరఅభిమానాలను పొందుతూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్నామన్నారు. ప్రచారంలో తనకు 7 నియోజకవర్గాలలోని ప్రజలు నిరుద్యోగయువత మరియు మహిళా మణులు ముందుకొచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.తన 17 సంవత్సర ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు తనదైన శైలిలో విద్యాబోధనలు చేపట్టి వారిని ఉన్నత శిఖరాలకు చేరే విధంగా తన వంతు బాధ్యతను వహించానని తెలిపారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంతో పాటు వివిధ నియోజకవర్గాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే తన లక్ష్యంగా భావించి వారికి గ్రూప్1 గ్రూప్2 గ్రూప్ 4 టెట్ మరియు ఉపాధ్యాయ ఎంట్రన్స్ లాంటి మరెన్నో ఉచిత శిక్షణ శిబిరాలతో పాటు ఉచిత భోజన వసతులను కల్పిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. దీంతోపాటు నియోజకవర్గంలోని మహిళల సాధికారిత కోసం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతో పాటు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కుట్టు మిషన్ పనిలో తర్ఫీదును అందించి మహిళల హృదయాలలో నిలిచారని సమాజంలోని మహిళలకు నిరుద్యోగ యువతీ యువకులకు మరియు వివిధ వర్గాల ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వరంగల్ పార్లమెంట్ లోని సామాజిక వర్గాల సంక్షేమం కేవలం పంజా కల్పనతోనే సాధ్యమవుతుందని మేధావులు కళాకారులు నిరుద్యోగ యువతీ యువకులు మరియు మహిళా లోకం భావిస్తూ రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో పంజా కల్పన గెలుపే లక్ష్యంగా సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు, బీ ఎస్పి పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీకి సెలవులు ప్రకటిస్తే పరిపాలన భవనాన్ని ముట్టడిస్తాం: ఎస్ఎఫ్ఐ

**పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు సెలవుల వల్ల తీవ్రంగా నష్టపోతారు**

**మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి**



హనుమకొండ 30 ఏప్రిల్ (వాయిస్ టుడే ప్రతినిధి) కాకతీయ యూనివర్సిటీకి సమ్మర్ సెలవులు ప్రకటిస్తే పరిపాలన భవనం ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం రోజున కాకతీయ యూనివర్సిటీ లోని క్యాంటీన్ దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్ధాంతరంగా వేసవి సెలవులు ప్రకటిస్తూ అదే సెలవుల్లో మళ్లీ ఆన్లైన్ తరగతులు అని కాకతీయ యూనివర్సిటీ పాలకులు కొత్త పాట పాడుతున్నారని విమర్శించారు రానున్నది పోటీ పరీక్షల సమయమని ఈ సమయాల్లో యూనివర్సిటీలో చదివేటటువంటి విద్యార్థులంతా కూడా ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని ఇలాంటి సమయంలో యూనివర్సిటీకి సెలవులు ప్రకటించడం అనేది వారి యొక్క ప్రిపరేషన్ పై తీవ్రమైన ఒత్తిడి పడుతుందని అన్నారు అలాగే సెలవులు ప్రకటించినప్పుడు మళ్లీ ఆన్లైన్ తరగతులు ఎందుకని ప్రశ్నించారు ఆన్లైన్ తరగతులు అనేవి కేవలం సిలబస్ పూర్తయిందని చెప్పుకోవడానికి నామమాత్రపు తరగతుల నిర్వహణ గా మాత్రమే ఉపయోగపడతాయని విమర్శించారు ఇప్పటికే ఎన్నోసార్లు అర్ధాంతరంగా తమ సొంత ప్రయోజనాల కొరకు సెలవులను ప్రకటిస్తూ యూనివర్సిటీలను బందు పెడుతూ విద్యార్థులు ఇంటి దగ్గర ఉండగానే ఆ సెలవులను పొడిగిస్తూ విద్యార్థుల యొక్క అకాడమిక్ క్యాలెండర్ పై వారు తలగతులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచారని అన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ పాలకులు వేసవి సెలవులపై పునర్ ఆలోచన చేయాలి. బే షరతుగా యూనివర్సిటీని ఎండాకాలం మొత్తం నడపాలని డిమాండ్ చేశారు. ఒకవేళ విశ్వవిద్యాలయానికి సెలవులు ప్రకటిస్తే పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని యూనివర్సిటీ అధికారులను ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం సాయికిరణ్ ఉపాధ్యక్షులు బి రెడ్డి జశ్వంత్ పరిమళ అతిరం నిరోషా సాయి అనూష సందీప్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో యువత సత్తా చాటాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తొర్రూరు, ఏప్రిల్ 30 వాయిస్ టుడే : త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించి యువత సత్తా చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి మండల,పట్టణ,వివిధ గ్రామ, యూత్ అధ్యక్షులతో పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ సత్తా చాటి లక్ష మెజారిటీ దిశగా మీరంతా పని చెయ్యాలని, కడియం కావ్యకు అఖండ మెజారిటీ అందించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిద్దామన్నారు.

బిజెపి,బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని,రాష్ట్ర అభివృద్ధి మన కాంగ్రెస్ కే సాధ్యం, బిజెపి బీఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా పాలకుర్తి నియోజకవర్గన్నీ తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యమని,కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి యువజన కాగ్రెస్ నాయకులే కాంగ్రెస్ పార్టీకి పునాది లక్ష మెజారిటీ లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు.పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి దేశాన్ని నాశనం చేసిందన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నేటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సర్వ మతాల అభివృద్ధి ధ్యేయంగా రిజర్వేషన్ల అమలు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని విమర్శించారు. మత కల్లోలాలు తప్ప దేశాభివృద్ధిపై బీజేపీకి దృష్టి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసన బోయిన మహేష్ యాదవ్, వివిధ మండల అధ్యక్షులు హరీష్, యకేశ్, ప్రవీణ్,హరి కిష్ట, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ గట్టెక్కింది

**మాజీ మంత్రి దయాకర్ రావు**



తొర్రూరు, ఏప్రిల్ 30 వాయిస్ టుడే : గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలతో గట్టెక్కిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్, సోషల్ మీడియా మరియు విద్యార్థి విభాగం విస్తృత సాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వై సతీష్ రెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ ఆవిష్కరణల్లో అత్యంత ప్రభావ వంతమైన ఆవిష్కరణ స్మార్ట్ ఫోన్ అని తెలిపారు.నేటి డిజిటల్ యుగంలో మీడియా కంటే శక్తివంతంగా సోషల్ మీడియా అవతరించిందని,మీడియా చేరుకోలేని ప్రాంతాల్లో సహితం సోషల్ మీడియా చేరుకోగాల్గుతుందని అన్నారు. మన ప్రభుత్వ హయంలో, మనం చేసిన మంచి పనులు ఇంకా ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి,ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను మరింత పదునుగా, చురుకుగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని అన్నారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ రీల్స్ ఫేస్బుక్ పోస్టు కు లైక్, కామెంట్, షేర్ చేయాలనీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతి పోస్టు ఆయా గ్రామాల మండలాల గ్రూపులకు సెండ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లే విధంగా వాట్సప్ గ్రూపులు మరియు ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, ఎక్స్ వంటి వివిధ సోషల్ మీడియాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు.ఇందుకు మనమందరం కలసికట్టుగా పనిచేయటం అవసరమని, బిజెపి కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలకు సరైన సమాధానం ఇవ్వాలి, లేకపోతే అమాయక ప్రజలు నమ్మే అవకాశం ఉంది, అందుకు అనుగుణంగా ప్రతి పోస్ట్ లో కామెంట్ చేయండి, వాళ్ళ ఆరోపణలను తిప్పి కొట్టండి అని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలుపించాలని పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన వికాస్ మంచ్ సభ్యులు

**అభ్యర్థుల గెలుపుకు వికాస్ మంచ్ ప్రచారం చేస్తుందని తెలిపిన సంకి రవీందర్**

కంటోన్మెంట్, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కంటోన్మెంట్ నియోజకవర్గంలో స్వచ్ఛంద సేవా సంస్థ నుండి నాయకులు వివిధ బస్తి కాలనీ నాయకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ అన్నారు.

కంటోన్మెంట్ ఐదవ వార్డ్ సెకండ్ లక్ష్మీ నగర్ లోని సంకీ రవీందర్ నివాసంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.వికాస్ మంచ్ అధ్యక్షుడు ఎబిల్,, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఏర్పడినప్పటి నుండి కంటోన్మెంట్ జిహెచ్ఎంసి లో విలీనం చేసేందుకు ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పేరు ప్రఖ్యాతలుగాంచిన ఈ సంస్థ ఈ సంస్థ సభ్యులు తనకు మద్దతు ప్రకటించడం ఆనందదాయకమని అన్నారు. ఇకపై వికాస్ మంచ్ చేపట్టే కార్యక్రమాల కు నా వంతు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రఘు యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాంది అన్ని ఇలాంటి నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేరుతున్నారని అన్నారు. అందరూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ కు మద్దతు తెలుపుతున్నారని. అందరూ ఐకమత్యంగా గణేష్ విజయానికి మద్దతు తెలుపుతున్నారని పిలుపునిచ్చారు. వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకీ రవీందర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజల పక్షాన నిలుస్తుందని ఎన్ని సమస్యలు వచ్చినా,, అధికారులకు,, పాలకులకు సమస్యల పై విశ్లేషించి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తాయని హామీ ఇచ్చారు. అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ను ఇరువురి విజయానికి వికాస్ మంచ్ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.



## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 30) : బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కొంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ శ్రీశైలంయాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొంపల్లి మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణంతో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడిలక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే అభివృద్ధి రెట్టింపు వేగంతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపాలిటీ ప్రెసిడెంట్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్పల్లిలో రోడ్ షో నిర్వహించిన కాంగ్రెస్

**పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు సునీత మహేందర్ రెడ్డి, శ్రీ గణేష్**



కంటోన్మెంట్, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ న్యూ బోయిన్ పల్లి పరిధిలోని పెన్షన్ లైన్, అంబేద్కర్ చౌరస్తా, ఏడుగుళ్ళు, పెద్ద తోకట, సీతారాంపురం, తదితర ప్రాంతాలలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, ముప్పిడి మదుకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుండి భారీ ఎత్తున స్పందన లభించింది. మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్రెడ్డి కి, మరియు కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ కు, పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అభిమానులు నీరాజనం తెలిపారు. దీంతో బోయిన్పల్లి పురవీధులన్నీ మూడు రంగుల మయంగా మారింది, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ మరియు పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుంటామని ఉత్సాహంతో కార్యకర్తలు మరియు నాయకులు రోడ్ షోలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యాన్ని, పేద బడుగు బలహీన వర్గాలని అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు తండోపతండాలుగా ముందుకు వస్తున్నారని అన్నారు. రోడ్ షో కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెన్నెల గద్దర్, ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి బి దేవుడు, నక్క ప్రభాకర్ గౌడ్, సంతోష్ యాదవ్, మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 1 మే 2024

కొండవీటి ఆరోగ్యం (గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు) మరియు సహచర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో

## కోడపాక Z P H S హైస్కూల్..10 తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత



అత్యధిక GPA:9.3..తో.100-% శాతం ఉత్తీర్ణత సాధించిన కొడపాక పాటశాల విద్యార్థులు... హర్షం వ్యక్త చేస్తున్న నెటిజన్లు...... ఈ సందర్భంగా కొండవీటి ఆరోగ్యం. G HM బెజుగం భవాని 9.3 GPA సాధించిన విద్యార్థిని అభినందించారు. భవానినీ ఆదర్శం గా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని.వూరికి.తల్లి తండ్రులకు.పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు.

## మృతుని కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామంలో బీర్కూరి మైసయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.మృతునికి తల్లి,భార్య కూతురు, కొడుకు ఉన్నారు.విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మృతుని కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతుని కుటుంబసభ్యులు అమ్మ ఫౌండేషన్ కి ఋణపడి ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, సంపత్,శ్రీకాంత్ గౌడ్, ల్యాబ్ శ్రీధర్, ముదాం శ్రీధర్ పటేల్,ప్రేమ్ రాజ్, గొణుగోపుల రాజు, భీర్కురి లింగం,మోతె శేఖర్,కొండమడుగు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్లు తపస్సు చేసిన భారత రాజ్యాంగాన్ని మార్చలేరు

### యువ నాయకులు కర్రోళ్ళ శివకుమార్ హెచ్చరిక



వాయిస్ టుడే /ఏప్రిల్ 30/షాద్ నగర్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్న మతతత్వ బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని, అందుకు ప్రతి కార్యకర్త సైనికుల మారాలని శివకుమార్ అన్నారు. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ లాంటివారు వందమంది వందేళ్లు తపస్సు చేసిన వారి తరం కాదని ఆయన పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పగటి కలలు కంటుందని అన్నారు, ముందుగా భారత రాజ్యాంగాన్ని పూర్తిగా చదివిన తర్వాత అవాకులు చవాకులు పేల్చాలని అన్నారు . సైలెంట్ గా భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ చెప్పడం సరికాదన్నారు. రాజ్యాంగం జోలికొస్తే మరో మహోద్యమ యుద్ధం ఆరంభం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రఘురామి రెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

కొత్తగూడెం నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీని అందిస్తాం

కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామి రెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు, దానికి పరోక్షంగా సహకరించే ఏ శక్తి అడ్డుకోలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, వారి నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. బిజెపికి గాని, బిఆర్ఎస్ కు గాని రాష్ట్రంలో ప్రజా బలం లేదని, అంగబలం, అర్ధబలంతో, సెంటిమెంటుతో సీట్లు సాదించేందుకు పాట్లుపడుతోందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి రఘురామి రెడ్డికి లక్ష మెజారిటీ అందించే లక్ష్యంతో కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులూ తుళ్లూరు బ్రహ్మయ్య, కొత్వాల శ్రీనివాస్, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జెవిఎస్ చౌదరి, సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాధం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.


# నిరంతర పోరాట స్ఫూర్తి మే డే

### ఆకలి చావుల కేకలకి మేడే సాక్షిగా నిలిచింది మే 1దినోత్సవం

### శ్రామిక శక్తికి కార్మిక ఉద్యమానికి చిహ్నం మేడే.

### 137 అంతర్జాతీయ దినోత్సవం

**(వాయిస్ టుడే చింతలపాలెం మండల్ రిపోర్టర్).**
**(30 ఏప్రిల్ 2024).**



మేడే ఎలా మొదలైంది కార్మిక దినోత్సవం చరిత్ర ఏమిటి? మే ఒకటి అంటే మేడే దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా కూడా పిలుస్తారు అమెరికాలో మాత్రం దీన్ని లాయల్టీ డే గా పిలుస్తారు . మే ఒకటి కార్మిక వర్గం దీక్ష దినోత్సవం గా జరుపుకుంటారు ప్రపంచ శ్రామిక ఉద్యమ చరిత్రలో లిఖించబడింది మే ఒకటి మేడేకి ప్రాముఖ్యత ఉన్నది సహజంగా జీవించే మానవ హక్కుల సాధన కోసం పొట్టకూటి కోసం లక్షల మంది శ్రమజీవుల రక్త తర్పణం వేలాదిమంది వందలాది మంది బలిదానాల పునాదిగా ఆ ప్రాధాన్యత ఏర్పడింది కార్మిక వర్గం హక్కుల పోరాట దినంగా కష్టజీవుల బతుకుదెరువు ఉద్యమాల దిక్సూచిగా మేము మమ్ములను మనుషులకు మనుషులుగా గుర్తించండి మా శ్రమ శక్తియే మా చెమట చుక్కల రక్తబిందువే మి సంపదకు మూలం అంటూ కార్మిక వర్గం ఎలుగెత్తి చాటిన రోజే మే 1 మేడే కార్మిక వర్గ ఉద్యమ కార్యచరణను నిర్దేశించింది పోరాటానికి ప్రేరేపించిన దినమే మేడే వేతన బానిసత్వాల రద్దు కష్టానికి ప్రతిఫలం సమాన వేతన తదితర ఉద్యమాలకు పురుడు పోసిన దినం మేడే ఎనిమిది గంటల పని దినం డిమాండ్ సాకారమైన రోజున మేడే జరుపుకుంటాము.. 1849 . తిరుగుబాటు సమయంలో ఆ నాటి కార్మిక బాధలు వర్ణనాతీతము రోజుకు పది నుంచి పన్నెండు గంటలు పని దినాలు గోడ్డు చాకిరి చేయాల్సి ఉండేది ఎంత చాకిరీ చేసినా కడుపు నిండటమే కష్టంగా ఉండేది ఉత్పత్తి లేకుండా సామాజిక జీవనం లేదు పురోగమనం అంతకన్నా లేదు శ్రమ నుండి పెట్టుబడి అస్తిత్వం మనుగడ శ్రమశక్తి లో ఉన్నది కార్మికుల శ్రమశక్తిని దోచుకుని బానిసలుగా మార్చింది దుర్భర పరిస్థితులకు లోను చేసింది అసమానతలు సృష్టించింది దోపిడీ వంటి వాటికీ మూలాధారమైంది కార్మికుల ఉనికి ప్రశ్నార్థకంగా మారి మనుగడ కష్టమైంది కార్మిక ఉద్యమంలో రక్త తర్పణాలు బలిదానాలు అని వార్యమన్న నిజాన్ని ఆవిష్కరించింది. కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ విషయంలో కార్మికులను లొంగతీసుకొని ప్రయత్నాలు చేశారు అమాలీలు, ముఠా జట్టు కార్మికులు ఎలాంటి చట్టాలు రూపొందించబడలేదు దోపిడీ కార్పొరేట్ శక్తులతో కొమ్మక్కై పాలకవర్గం కార్మికుల్లో యూనియన్ చైతన్యాన్ని పోరాట సామర్థ్యాన్ని దెబ్బతీయటానికి కార్మిక నేతలను లక్ష్యంగా చేస్తుంది. వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తుంది వారిపై తప్పుడు కేసులు పెట్టి బాధిస్తుంది ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు భద్రత లేని బతుకు వలస కార్మికులది పొట్టకూటి కోసం ఉపాధి వెతుకులాటలో ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లే కార్మిక కష్టాలు చెప్పలేనివి కనీస వేతనాలు చట్టాలు పనిగంటలు నోచుకునే స్థితి వారిని వెంటాడుతుంది. చికాగో కార్మికుల విరోచత పోరాటం. చాలా దేశాల్లో మేడేకు ప్రత్యేకతలు ఉన్నాయి మేడేను సెలవు దినంగా పాటిస్తారు ఈ కార్మిక దినోత్సవం ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో ఒక రాష్ట్రానికి ముడి పెట్టలేము మొదట 1886 చికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడే పుట్టుకకు పునాది.

కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలు కల్పించాలని నినదీస్తూ 1886 మే 1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టడం జరిగిందా దానికి మద్దతుగా మార్కెట్ లో వేల మంది కార్మికులు ప్రదర్శన నిర్వహించారు ఈ ప్రదర్శన . ఉధృతంగా . మారటంలో పోలీసులు కాల్పుల్లో చాలామంది కార్మికులు మరణించారు. ఈ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు ఉవ్వెత్తున లేచాయి . 1890 మే ఒకటిన బ్రిటన్ లోని హెడ్ పార్కులో చేపట్టిన ప్రదర్శనకు మూడు నుంచి నాలుగు లక్షల మంది కార్మికులు హాజరయ్యారు రోజులో ఎనిమిది గంటల పని దినాలు ఉండాలనే ఈ ఉద్యమ. ప్రధాన డిమాండ్. ఆపైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి క్రమంగా సికాగోలోని జరిగిన ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మీ ఒక్కటేనా కార్మిక దినోత్సవం గా జరుపుకోవాలని నిర్ణయించారు. ప్రపంచ దేశాల వ్యాప్తంగా మేడే స్వరూపం మారుతూ వచ్చింది అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలు నిరసనలు ప్రదర్శనలు చేపట్టడం జరిగింది 19 00 నుంచి 1920 వరకు యూరోప్లో ప్రభుత్వం ధనిక వ్యాపారుల దొపిడికి ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే 1న నిరసన ప్రదర్శనలు జరిగేవి మొదట ప్రపంచ యుద్ధ సమయంలో మేడే నాడు యుద్ధ వ్యతిరేక ఉద్యమలు చేపట్టేవారు. తర్వాత దశకంలో మే ఒకటైన వ్యతిరేక దినోత్సవం గా జరిపేవారు హిట్లర్ పాలనలో ఆ రోజుని జాతీయ కార్మికుల దినోత్సవం గా జరుపుకునే వారు ఇటలీలో ముసలిని స్పెయిన్ లో జనరల్ ఫ్రాంకోలు మే డే పైన అనేకాంక్షలు విధించేవారు రెండో ప్రపంచ యుద్ధం తరువాత యూరోపియన్ దేశాల్లో ఒకటైన సెలవు దినంగా పాటించటం మొదలుపెట్టారు అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి చాలా దేశాల్లో కార్మికులకు సంక్షేమ పథకాలు అమల్లోకి రావడం మొదలయ్యాయి అటు సంక్షేమ పథకాలతో పాటు నిరసన కార్యక్రమాలకు మే ఒకటి వేదికగా మారింది పెట్టుబడి దారి వ్యవస్థ పై నిరసన ఉద్యమాలు ఆరోజునే మొదలయ్యాయి అనేక . కార్మిక ఉద్యమ మేడే నాడు పురుడు పోసుకుంది . భారత్లోని కొన్ని రాష్ట్రాల్లో మేడేని సెలవు దినంగా పాటిస్తారు ట్రెండ్ యూనియన్లు ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు ఇతర ప్రదర్శనలు చేపడతారు వేతనాలు పెరగాలని చాలా కాలంగా లేబర్ యూనియన్లు ప్రధాన డిమాండ్ గా మారింది.




## పదవీ విరమణ పొందుతున్న జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్యకి ఆత్మీయ సన్మానం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్30) సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుమారు 36 సంవత్సరాలపాటు పనిచేసి సుమారు 10 సంవత్సరాలపాటు జనరల్ మేనేజర్ (పర్సనల్) గానే పని చేసి మంగళవారం పదవీ విరమణ గావిస్తున్న జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య ని జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం బి.హనుమంత రావు, జిఎం(పర్సనల్) సెక్యూరిటీ బి.ఆర్.ధీక్షితులు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి & సూపర్ బజార్ ఎండి పి.సామ్యూల్ సుధాకర్ వెల్ఫేర్, ఏఈపిఏటిబి సెల్, ఆర్సి, ఐఆర్&పిఎం, ఈఈ సెల్, ఈఆర్పి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్, విభాగాల ఏజిఎం(పర్సనల్), డిజిఎం(పర్సనల్)లు, పర్సనల్ మేనేజర్లు, డివై.పిఎం లు, సీనియర్ పిఓ లు ఇతర అధికారులు పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళ వారమున పూల మాలలతో, శాలువాలతో జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు. అదే విధముగా చినజీయర్ స్వామి తరపున వికాస తరంగిణి సంస్థ వారు వేద ఆశీర్వచనం ఘనముగా చేశారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య పర్సనల్ డిపార్ట్మెంట్ లో వెల్ఫేర్ ఆఫీసర్ నుండి జిఎం పర్సనల్ గా 36 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో అంకిత భావం, క్రమశిక్షణ, సమయపాలన తో కష్టించి పనిచేశారని కొనియాడారు. ముఖ్యముగా కారుణ్య నియమకాలు ఇంటర్నల్ , ఎక్స్టార్నల్ ఉద్యోగ నియమకాలలో, పరీక్షల నిర్వహణలో , స్పోర్ట్స్ స్కౌట్స్ & గైడ్స్ నిర్వహణ సక్రమముగా నిర్వహించటం లో ఎంతో కృషి చేశారని తెలుపుతూ వారి శేష జీవితం పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా గడపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) లు అజయ్ కుమార్, ఎస్. వరప్రసాద్, పి.వేణు గోపాల రావు, వైవిఎల్ వర ప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, పర్సనల్ మేనేజర్ లు ముకుంద సత్యనారాయణ, సివిఎస్. మూర్తి లు డిజిఎం(పర్సనల్), డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, అనిల్, ప్రవీణ్, సంతోష్, నాగేశ్వర రావు, సీనియర్ పిఓ లు జికే.కిరణ్ కుమార్, టి.శ్రీనివాస రావు, ఎల్.తిరుపతి, కే.శ్రీనివాస్ డిపార్ట్మెంట్ అధికారులు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేయాలి..!

టీపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్..!



వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 30 మేడిపల్లి : మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను వివరించి చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు , యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అన్ని అనుబంధ సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 30 (వాయిస్ టుడే) క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది గ్రామంలో మహిళలు, నాయకులు కార్యకర్తలతో మంగళవారం చెన్నూరు మాజీ శాసనసభ సభ్యుడు బాల్క సుమన్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం రామకృష్ణాపూర్ పట్టణం లోని ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఇంచార్జ్ గండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 2024 (వాయిస్ టుడే) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేసిన నలుగురు ఎస్ఐ లు టి. విక్టర్ 1981 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 42 సంవత్సరాల ఆరు నెలల సర్వీస్, ఎన్. సురేందర్ 1983 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల 9 నెలల సర్వీస్, టి. గంగరాజు గౌడ్ 1983 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల తొమ్మిది నెలల సర్వీస్, ఎన్.లింగన్న 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల ఒక నెల సర్వీస్ పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించి పదవి విరమణ సందర్భంగా సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న నలుగురు ఎస్ఐ పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ,హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా పదోన్నతి పొంది సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి 40 సంవత్సరాల పై చిలుకు సర్వీస్ పూర్తి చేసుకుని చేసిన సేవను మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని సిపి అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.పదవీ విరమణ పొందిన ఎస్ఐ లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు రమేష్ బాబు, ప్రేమ్ కుమార్, ఏఓ అశోక్ కుమార్, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో సిఓఈ బెల్లంపల్లి విద్యార్థుల హవా




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 2024 (వాయిస్ టుడే) : తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఓఈ)బెల్లంపల్లి 10వ తరగతి ఫలితాల్లో హవా కొనసాగించింది. గత ఆరు సంవత్సరాలుగా వంద శాతం ఫలితాలుసాదిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది.అదే క్రమంలో మంగళవారం ఎస్సెస్సీ బోర్డ్ ప్రకటించిన ఫలితాల్లో సైతం వందశాతం ఫలితాలు సాధించి తన హవా కొనసాగించింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఐనాల సైదులు మాట్లాడుతూ గురుకులం నుండి 74మంది పరీక్షకు హాజరుకాగా 74మందీ ఉత్తీర్ణులయ్యారన్నారు.అంతేకాకుండా అదేవిధంగా 6 మంద్ 10 జిపిఏ సాధించగా 9జిపిఏ ఆపై ఏకంగా 38మంది సాధించి బెల్లంపల్లి సత్తా చాటారు.

**10జిపిఏ సాధించింది వీరే:-**

అల్లాటి వినయ్,బొల్లం ఆభినయ్ తేజ్, జాడి జశ్వంత్, చిగిరి వినిల్ కుమార్, జంగంపెల్లి ప్రణయ్ చరణ్,భూక్య శశివర్దన్.వీరితోపాటు కొనురి సిద్దార్థ, పల్సి విష్ణు,రాంటెంకి గిరిదర్,గోమాస అభిసేక్ లు9.8 జిపిఏ సాధించారు.మరో ఐదుగురు విద్యార్థులు 9.7 జిపిఏ సాధించడమేకాక ఎడుగురు విద్యార్థులు 9.5 జిపిఏ 16 మంది విద్యార్థులు 9 జిపిఏ ఆపైన సాధించడం విశేషం.గత ఆరు సంవత్సరాలుగా వరసగా 100శాతం ఫలితాలతో అప్రతిహాతంగా కొనసాగుతున్న సిఓఈ మరోసారి వందశాతం ఫలితాలతో తిరుగులేని విజయాలు తమ విద్యార్థులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు సంతోషం వ్యక్తం చేశారు.అద్భుతమైన విజయాలతో గురుకులాల్లోనే ఆదర్శవంతంగా నిలవడం పట్ల ఆదిలాబాద్ సక్షేమ గురుకులాల ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా 10జిపిఏ సాధించిన అల్లాటి వినయ్, బొల్లం ఆభినయ్ తెజ్, జాడి జశ్వంత్, చిగిరి వినిల్ కుమార్, జంగంపెల్లి ప్రణయ్ చరణ్, భుక్య శశివర్దన్ ను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ తో కలిసి మిఠాయిలు పంచుకొని ఒకరినొకరుప్ అభినందించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు వరమని ప్రమోద్ కుమార్,పిన్నింటి కిరణ్ ,బి.అశోక్,ఆకెనేపల్లి రాజేష్,కామెర ప్రేమలత,సజ్జనపు విజయ్ కుమార్,భోగే శ్రీలత,రాజేశం, తేజశ్వి,ఐ.మల్లేష్,సమందర్ అనుముల అనిరుద్,యండి రఫి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ఎంపీకి మద్దతుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే, చెన్నూరు ఎమ్మెల్యే సతీమణి రోడ్ షో

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారి మెజారిటీతో గెలిపించాలని, వంశీ కృష్ణ కు మద్దతుగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు కాంటా చౌరస్తా నుంచి పాత బస్టాండ్ ఏరియా వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం వివేక్ సతీమణి సరోజ మాట్లాడుతూ గతంలో కాక వెంకటస్వామిని ఆశీర్వదించి ఎంపీగా గెలిపించి పార్లమెంటు కు పంపారో ఆయన మనవడు వంశీ కృష్ణ ను కూడా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. కాక వెంకటస్వామి 1969లో తెలంగాణ ఉద్యమం మొదలైనప్పుడు తుపాకీ తూటాకు ఎదురు వెళ్లి మాకు ప్రత్యేక తెలంగాణ కావాలని పోరాడారని, మలిదశ ఉద్యమంలో ఆయన వారసులైన గడ్డం వినోద్, వివేక్ లు కూడా తెలంగాణ ఉద్యమం కోసం పోరాడని అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేసి మనపై భారం మోపి, బంగారు తెలంగాణను బొగ్గులపాలు చేసి పోయారని, కేసీఆర్ కుటుంబంలో ఒకరు జైలుకు వెళ్లారని, మెల్లిగా మిగిలిన వారు కూడా జైలుకు వెళ్తారని అన్నారు. కాక వెంకటస్వామి దేశ అభివృద్ధి కోసం ఎంతో ప్రయత్నించారని, దేశ ప్రధాని కావాల్సిన కాక ను కొన్ని అతీత శక్తులు అడ్డుకున్నాయని, ఆ తరువాత వారి కుమారులు పాఠశాల అభివృద్ధి, నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వంశీ కృష్ణ ను గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ ను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకువెళ్తారని అన్నారు.



## కాంగ్రెస్ గూటికి చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 30 జడ్చర్ల: పార్లమెంట్ ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. జడ్చర్ల టౌన్ పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ గూటికి చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాట్రపల్లి లక్ష్మయ్య, జడ్చర్ల మాజీ సర్పంచ్ లలితమ్మ, మండల మాజీ రైతు సమన్వయ కమిటీ చైర్మన్ జంగయ్య, సీనియర్ నాయకులు నర్సింలు గుప్త, కావేరమ్మ పేటకు చెందిన గజగౌని మహేష్ గౌడ్, బుక్క చెన్నయ్య, సుగుణమ్మ, జావేద్ లతోపాటు 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

వాయిస్ టుడే బోధన్ : ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం నయాబాదులో మహాలక్ష్మి మందిరం పక్కన కొన్ని నెలల క్రితం నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయం లో ఎడపల్లి గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవాలు మహిళలు మంగళహారలతో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్దకు ఎల్లా గౌడ్ ఇంటి వద్ద జోగుఎత్తుట చిందులేస్తూ ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఐదు రోజులపాటు రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు ఎల్లా గౌడ్ కులస్తుల ఇళ్లలో జోగేత్తు నుంచి ప్రారంభమై వేయికళ్ల బోనము ఏడంత్రాల బోనము 30వ తేదీన రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు గౌడ కులస్తులు గ్రామస్తులు అనంతరం అన్నదాన%శీ% మంగళవారంతో ముగిశాయి కార్యక్రమంఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బిజెపి బోధన్ నియోజకవర్గ%శీ% మేడపాటి ప్రకాష్ రెడ్డి జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు వి జి గౌడ్ బాబ్జిరెడ్డి జగన్ ఎంపీపీ శ్రీనివాస్ ఆకుల శ్రీనివాస్ రవీందర్ గౌడ్ నటరాజు గౌడ్ పుట్ట నర్సా గౌడ్ మల్లా గౌడ్ కేసరి రవి గౌడ్ దయానంద గౌడ్ కేసరి ప్రభాకర్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్ నరహరి గౌడ్ శేఖర్ గౌడ్ కేసరి నా గౌడ్ లక్ష్మణ్ గౌడ్ సురేష్ గౌడ్ శ్రీధర్ గౌడ్ బాల్రాజ్ గౌడ్ తదితరులు ఉత్సవములు పాల్గొన్నారు



## అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయండి

### మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడలో ప్రచారం



వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 30 మేడిపల్లి : మంగళవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 40 ఫీట్ రోడ్ లో గల మల్లన్న స్వామి గుడి దగ్గర నుండి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారి గెలుపు కై 10,11,12,13,21,22డివిజన్ లలో ప్రచారం నిర్వహించడం జరిగింది. తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కొరకు పనిచేసే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయడం ద్వారా అభివృద్ధి కి బాటలు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్లు అమర్ సింగ్,బచ్చ రాజు, బీంరెడ్డి నవీన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జంగాచారీ,అయిలేష్ యాదవ్, రంజిత్ రెడ్డి,భాస్కర్,నాదం గౌడ్,రాజ రాజు,కవిడె కుమార్, వేణుగోపాల్ రెడ్డి, బండి శ్రీ రాములు,సుదర్శన్ రెడ్డి,ప్రదీప్, మహేష్ చారీ,సోమయ్య, రంగన్న గౌడ్, చింతల నర్సింహా రెడ్డి, సక్రు నాయక్,రవీందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రవి యాదవ్,మహేష్, కపిల్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, ఎన్ ఎన్ కే దుర్గా, అరుణ,దివ్య తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 2024: (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి 2023-24 పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారు.పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు జీపిఏలో 10/10 సాధించి టాపర్స్ గా నిలిచారు. 10/10 జీపీఏ సాధించిన వారిలో బోడకుంట దీపిక %ణ/శీ% వెంకటేశం, గొర్ల స్ఫూర్తి %ణ/శీ% లింగమూర్తి 10/10 జీపీఏ ను సాధించారు. అదేవిధంగా జీపిఏలో 9.0 నుండి 9.7 జీపిఏ 29 మంది విద్యార్థులు సాదించారు.పదవ తరగతి ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు 98.46 % ఉత్తీర్ణత సాదించారు. ఉత్తిర్ణతకు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా రమేష్ అభినందించారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 2024: (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు కోట వెంకటేశ్వర్లు, కిరణ్, ఈగురపు భాస్కర్, దాగం తిరుపతి, కాడపాక మహేందర్, హర్యానా జిలేబి మనోహర్ చౌదరి వ్యవస్థాపకుల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూర్గుల ఉన్నత పాఠశాల విద్యార్థులు

**ఫరూఖ్ నగర్ మండల టాపర్ గా నిలిచిన చంద్రశేఖర్ 9.8 జీపీఏ**

**ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించిన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్**

**అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు**



వాయిస్ టుడే /ఏప్రిల్ /30: విడుదలైన పదవ తరగతి ఫలితాలలో రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల టాపర్ నిలిచిన చంద్రశేఖర్ బూర్గుల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదివిన చంద్రశేఖర్ బూర్గుల గ్రామానికి చెందిన అబ్బాయి తల్లిదండ్రులు కూలినాలి చేసుకొనె వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు చిన్నప్పటి నుంచి చదువుల్లో ముందుండే చంద్రశేఖర్ మండల టాపర్ గా నిలవడం బూర్గుల గ్రామానికి మరియు పాఠశాలకు గర్వకారమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అన్నారు..2023 24 విద్యా సంవత్సరానికి గాను జడ్.పి.హెచ్.ఎస్ బూర్గుల పాఠశాలలో 71 మంది విద్యార్థులకు 51 మంది ఉత్తీర్ణులయ్యారని మిగిలిన విద్యార్థులు ఫెయిల్ అయ్యారని అన్నారు. ఈ సంవత్సరం 71% శాతం పర్సంటేజ్ వచ్చిందని మునుముందు మంచి ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులన ప్రోత్సహించి అధిక మార్కులతో పాటు వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేస్తామని అన్నారు ఫరూక్ నగర్ మండల టాపర్ గా నిలిచిన చంద్రశేఖర్ ను మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఫోన్లో అభినందించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 1 మే 2024

## జనకంపేట్ అశోక్ సాగర్ దర్గా వద్ద బైకు ప్రమాదం

### ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు



వాయిస్ టుడే (బోధన్ ) ఎడపల్లి మండలంలోని జానకంపేట అశోక్ సాగర్ దర్గా వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమంగా ఉంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామానికి చెందిన కార్తీక్ అర్బాస్ ఖురేషి బైక్ పై నెహ్రూ నగర్ లో జరిగిన మ్యారేజ్ ఫంక్షన్ కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బోధన్ వైపు నుండి వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో బైక్ నడుపుతున్న కార్తీక్ ఎగిరి రోడ్డు పక్కన అశోక్ సాగర్ చెరువు పక్కన పడిపోగా అర్బాస్ ఖురేషి రోడ్డుమీద పడిపోవడంతో తలకు శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి అర్బాసును పోలీసులు తమ స్థానికులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కార్తీక్ దూరంగా పడి ఉండడం ఎవరు గమనించకపోవడంతో స్థానికులు అర్బస్ ఒక్కడికే తీవ్ర గాయాలు అయ్యాయి అనుకొని అతనిని ఉంటా పుట్టిన ఆస్పత్రికి తరలించారు కార్తీక్ పడిపోయింది ఎవరు గమనించకపోవడంతో ఉదయం 12 గంటల వరకు ఎవరికీ తెలియలేదు అనుమానం వచ్చిన తల్లిదండ్రులు బైకు కార్తీక్ కావడంతో ప్రమాదం జరిగిన సంఘటన పరిసర ప్రాంతాలు వెతకడంతో కార్తీక్ మృతదేహం అక్కడ లభించడంతో లబోదిబోమమన్న కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదవ తరగతి 96.6 ఉత్తీర్ణత సాధించారు





వాయిస్ టుడే ఎడపల్లి మండలంలో మంగళవారం పదవ తరగతిలో ఎడపల్లి మండల విద్యార్థులు 96.6% జైతపూర్ పోచారం ఠానాకాలన్ ప్రభుత్వ ఎడపల్లి ఉర్దూ మీడియం స్కూల్ తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల ఎడపల్లి నితీష, రమ్య, అభ్యుదయ ఎడపల్లి (బోధన్ ) ప్రభుత్వ పాఠశాలో ఉత్తీర్ణత శాతం 96.6% ఉత్తీర్ణత సాధించారు. ఆరు పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించగా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఇద్దరు బాలికలు నితీష,రమ్య, జ్యోతిరావు పూలే బీసీ బాలుర పాఠశాల విద్యార్థి అభ్యుదయలు 10/10 మార్కులు సాధించారు.




## సూత్రధారి రాహుల్.. కుట్రదారు రేవంత్

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పై ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి ఫిర్యాధు

కరీంనగర్ ఏప్రిల్ 30(వాయిస్ టుడే )సామాజిక మాధ్యమాల్లో అసత్యాల ప్రచార సూత్రధారి రాహుల్ గాంధీ అని కుట్ర దారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొట్టె మురళీకృష్ణ ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ పోరాడలేకే అక్రమ పద్ధతులను అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు మూకుమ్మడిగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని దీన్ని ప్రజలంతా గమనించాలని మురళీకృష్ణ కోరారు.

రిజర్వేషన్ ల అంశం పై బిజేపి జతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మాట్లాడిన విషయాన్ని తప్పుడుగాప్రచారం చేస్తూ, మార్ఫింగ్ వీడియో, అడియోలను ఫేస్బుక్ లో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని బిజెపి సీనియర్ నాయకులు కొట్టె మురళి కృష్ణ మంగళ వారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాధు చేశారు.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నీ విమర్శించినట్టు, రిజర్వేషన్ల అంశంపై తప్పుగా మాట్లాడినట్టు ఫేక్ ఆడియో , వీడియో, కాల్ రికార్డు లను క్రియేట్ చేసి సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ చేస్తున్నారనీ, దీనివల్ల బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పరువు ప్రతిష్టకు, పార్టీకి తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని , ప్రధానంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రజలను ఓటర్లను ప్రభావితం చేసేలా తన సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ప్రజల మధ్య కుల , మత వ్యవస్థ ల ను తీసుకువచ్చి బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అనలేని విషయాలను తప్పుడు పద్ధతిలో చూపించడానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు సామాజిక మాధ్యమాన్ని ఎంచుకొని బండి సంజయ్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఫేక్ ఆడియో వీడియో కాల్ రికార్డుల వల్ల బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్, పార్టీకి నష్టం చేకూర్చాలని చూస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు పై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన తీసుకోవాలని కొట్టె మురళి కృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు.



## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

జమ్మికుంట ఏప్రిల్ 30(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభకు వచ్చి వడదెబ్బతో వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ మృతి చెందడం బాధాకరమన్నారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.





# ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ చేస్తాం

### చక్కర కర్మాగార షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం: ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

వాయిస్ టుడే బోధన్ : ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి లు పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... పదేండ్ల బి.అర్.ఎస్ అరాచక పాలనకు స్వస్తి పలికి, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను విముక్తి కలిగించిన కాంగ్రెస్ పార్టీకే రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో సైతం పట్టం కట్టాలని అన్నారు. కల్లబొల్లి మాటలను చెబుతూ పబ్బం గడుపుకుంటున్న బి.అర్.ఎస్, బిజెపి పార్టీలు మరో మారు అమలు కానీ హామీలను గుప్పించి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఎలాంటి ప్రలోభాలకు ప్రజలు తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలుపొందించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఆరుమార్లు శాసనసభ్యులుగా, ఒక పర్యాయం ఎమ్మెల్సీగా సేవలందించి రాజకీయాలలో అపార అనుభవ కలిగిన అభ్యర్థిని గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని ప్రజలు గమనించి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి టీ.0జీవన్ రెడ్డి మాట్లాడుతూ... తాను రాజకీయాలలో అందించిన సేవలను గుర్తించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోనని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే యావత్ తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే ఆస్కారం ఉంటుందని ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీ ల అమలులో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ హామీలను ఇప్పటికే ప్రజలకు అందించి మాట నిలబెట్టుకొందని, పాలనలో పారదర్శకత ప్రదర్శిస్తూ పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కార్ ముమ్ముందు రాష్ట్రాన్ని అభివృద్ధి పరుగులు పెట్టిస్తారని అన్నారు. ఇటు రాష్ట్రంలో రువ్వడి చూపించిన కాంగ్రెస్ అత్యధిక ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని, కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఇప్పటికే తేటతెల్లమైందని ఆయన అభిప్రాయపడ్డారు. తన గెలుపు నాకు ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో లో చిరిన జానకంపెట్ భారాసా రైతు సమన్వయ కమిటీ చైర్మన్ సుంకరి రాజా గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ చిక్కెల లక్ష్మణ్ తో పాటు పలు గ్రామాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బీన్ హాందాన్, జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజితాఎల్లయ్య యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బిల్లా రామ్మోహన్, ఈర%శీ%టి లింగం, శంకర్ నాయుడు, ఎడపల్లి, జైతాపూర్ సొసైటీ చైర్మన్లు పోల మాల్కారెడ్డి, కరుటూరి సత్య నారాయన చౌదరి, నాయకులు తాళ్ళ విజయ్ కుమార్ గౌడ్, రాధాకృష్ణ గౌడ్ నీరడి రవి కుమార్, పాల్దె భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, రాంగోపాల్ రెడ్డి, అమానుల్ల షరీఫ్,గంగ ప్రసాద్, బంజ కామప్ప,రాధాకిషన్ గౌడ్,బొబ్బిలి శ్రీనివాస్, ఫర్హాన్, యాసాడ రాజ్ కుమార్, పురం శేఖర్, గోపి, ప్రసాద్ పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు వ్యక్తుల పేర్లు రఘుపతి రెడ్డి, జహీరుద్దీన్, ఇమ్రాన్, గౌస్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి 135 అత్యధిక 10 జి.పి.ఏలతో అల్ఫోర్స్ జయకేతనం



కరీంనగర్ ఏప్రిల్ 30(వాయిస్ టుడే )అత్యుత్తమ బోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చని మరియు ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా? వి. నరేందర్రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జి.పి.ఏ. లు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10 జి.పి.ఏ లను సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమని తెలుపుతూ మరియు అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జి.పి.ఏ సాధించారని మరియు 113 మంది విద్యార్థులు 9.7 జి.పి.ఏ లను సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు గాను 747 మంది విద్యార్థులు 9 జి.పి.ఏ ఆపై మార్కులు సాధించడం విశేషం. ఇటీవల కాలంలో ప్రకటించిన ఇంటర్ మరియు ఐఐటి-జెఇఇ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను మరియు వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు.




అత్యధిక స్థాయిలో 10 జి.పి.ఏ లు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్చాలను అందజేసి మరియు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు విజయపరంపరను కొనసాగించడానికై ఆహర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు దిక్సూచి కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్

కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ 30 (వాయిస్ టుడే): ఆర్థిక స్థోమతలేని నిరుపేద అభ్యర్థులకు ఉద్యోగాల సాధనలతో దిక్సూచిగా నిలుస్తుంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ , ఉద్యోగాల సాధన కొరకు పోటీపడుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణతో అందిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులు ఎంతో మంది ఈ స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణ పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారు. అత్యున్నత స్థాయి శిక్షణ, ఉన్నత విద్యతో పాటు బోధనలో అనుభవం ఉన్న అధ్యాపకులు ఈ స్టడీ సర్కిల్లో బోధిస్తారు.



**వివిధ ఉద్యోగాలకు శిక్షణ:-**

బీసీ స్టడీ సర్కిల్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఉద్యోగాలతో పాటు, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఉద్యోగాలకు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. కేంద్ర సివిల్ సర్వీస్, రైల్వే రిక్రూట్మెంట్, బ్యాంకింగ్, పోస్టల్ తో పాటు రాష్ట్రస్థాయిలో నిర్వహించే గ్రూప్ -1 , 2 , 3 , 4 , ఎఎస్.ఐ., కానిస్టేబుల్, ఫారెస్ట్ అధికారులు, టీచర్స్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్, గురుకుల టీచర్స్ , వీఆర్వో, వీఆర్ఎ తదితర పోటీలలో పాల్గొనే అభ్యర్థులకు ఫౌండేషన్ కోర్సుల పేరుతో ఎంపిక చేసి ఉచిత శిక్షణ అందజేస్తారు.

బీసీ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందడానికి ఎంపిక పరీక్ష ద్వారా 75 శాతం బీసీ, ఎస్సీ లకు 25 శాతం, ఎస్టీలకు 05 శాతం ఇతర కులాలకు 05 శాతం గాఎంపిక చేసి శిక్షణ ఇస్తారు. శిక్షణ సమయంలో టీ మరియు స్నాక్స్ అందిస్తారు. శిక్షణ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంల వరకు క్లాసులు నిర్వహిస్తూ వారం రోజులకొకసారి నమూనా పరీక్షలు నిర్వహిస్తారు.



**ప్రైవేటుకు వెళ్లలేని వారి కోసం**

**-కోడారి శోభ (కరీంనగర్)**

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ లో పేద, మధ్యతరగతి నిరుద్యోగ అభ్యర్థులకు ఎంతో మేలు. ప్రైవేటు కోచింగ్ సెంటర్ కి వెళ్ళే లేని వారి కోసం ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తు, పరిక్షలకి సంబంధించిన సూచనలు చేస్తూ నిరుద్యోగులను పోత్సహిస్తూ వారిని ఉద్యోగాలకు దగ్గర చేస్తున్నారు.



**పేద విద్యార్థులకు మంచి అవకాశం**

**- బుక్యా శిల్ప (మంచిర్యాల)**

ప్రభుత్వ ఉచిత శిక్షణ వలన నాలాంటి పేద విద్యార్థులకు మంచి జరుగుతుంది. పేద విద్యార్థులకు మంచి అవకాశం. ప్రతి రోజు పాఠ్యాంశాల వారీగా పరీక్షలు పెట్టి, ఫ్యాకల్టీ చేత నివృత్తి చేయడం బాగుంది.

**ప్రైవేటు కి ఏ మాత్రం తీసిపోకుండా**

**-మెట్టు సంధ్య (కరీంనగర్)**



బీసీ స్టడీ సర్కిల్ ప్రభుత్వ శిక్షణ సంస్థలో ప్రైవేటుకి ఏమాత్రం తీసిపోకుండా శిక్షణను అందిస్తున్నారు. నిరుద్యోగుల ఉచిత శిక్షణ మా ఉన్నతికి తోడ్పడుతుంది. ప్రతీ నిరుద్యోగి ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఉద్యోగం సాధించాలి.